నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం
22 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# ఖాకీకి కనికరం లేదు.. వైద్యునికి బాధ్యత లేదు



MEDICO LEGAL CASE RECORD

Casualty CHC Addanki / M.L.C.No
Date & Time of Examination
Name of the Patient
Address
Age Sex M
INDENTIFICATION MARKS :
Signature / Thumb Impression of The Patient
PRESENT HISTORY OF THE PATIENT :
1) Date & Time of Incident
2) Alleged Cause
General Examination of the Patient : Conscious / Unconscious / Semi Conscious
Pupils: Responding to light : Yes / No
Pulse ..... /mt, B.P. ..... mm to Hg Respiratory Rate ..... / mt
Heart : S1 | S2 Beats/mt Lungs
Abdomen Tongue
Treatment given
Investigations advised



HEALTH CENTRE, ADDANKI
MEDICO LEGAL CASE RECORD

Casualty CHC Addanki / M.L.C.No
Date & Time of Examination
Name of the Patient
Address
Age Sex M
INDENTIFICATION MARKS :
Signature / Thumb Impression of The Patient
PRESENT HISTORY OF THE PATIENT :
1) Date & Time of Incident
2) Alleged Cause
General Examination of the Patient : Conscious / Unconscious / Semi Conscious
Pupils: Responding to light : Yes / No
Pulse ..... /mt, B.P. ..... mm to Hg Respiratory Rate ..... / mt
Heart : S1 | S2 Beats/mt Lungs
Abdomen Tongue
Treatment given

అద్దంకిలో ఆసుపత్రిలో ఎంఎల్‌సిలో స్టేట్‌మెంట్ నాట్ రికార్డెడ్ అని ఇస్తే, ఒంగోలు రిమ్స్‌లో నాట్ కొట్టివేసి స్టేట్‌మెంట్ రికార్డుగా మార్చిన వైద్యుడు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ కూడా కొందరూ ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నతస్థాయిలో పనిచేసే ఉద్యోగులు మాత్రం అధికార వైసిపి నేతలకు తొత్తులుగానే వ్యవహరిస్తున్నారు. తమ అధికార బలంతో టిడిపి సానుభూతిపరులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులే అశాంతిని సృష్టిస్తున్నారు. ప్రాణాలను కాపాడాల్సిన వైద్యులు బాధ్యతను మరిచి వైద్య వృత్తికే మచ్చతెచ్చేలా వ్యవహరిస్తున్నారు. ఓ వృద్ధునిపై బల్లికురవ ఎస్ఐ చేయి చేసుకుని ఆ పెద్దాయన్ను ఆసుపత్రి పాలు చేశారు. ఆ వృద్ధునికి మెరుగైన వైద్యం అందించాల్సిన







ఎస్ఐ నాగశివారెడ్డి, రిమ్స్ వైద్యుడు

- వైద్య వృత్తికే మచ్చ తెచ్చిన రిమ్స్ సిఎంవో భాష
- గుండె సమస్యతో వచ్చిన పెద్దాయన్ను బయటకు గెంటే ప్రయత్నం
- మొన్న వృద్ధునిపై చేయి చేసుకున్న బల్లికురవ ఎస్ఐ నాగశివారెడ్డి
- అస్వస్థతకు గురైన పెద్దాయన్ను అద్దంకి ప్రభుత్వాసుప్రతికి తరలింపు
- అక్కడ పోలీసులకు సమాచారం అందించినా స్పందించిన వైనం
- మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలింపు
- 'స్టేట్మెంట్ నాట్ రికార్డెడ్' అని రాసి పంపిన అద్దంకి వైద్యులు
- పత్రంలో 'నాట్'ను కొట్టేసిన రిమ్స్ సిఎంవో బాష
- ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై కూడా డాక్టర్ చిందులు
- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా అధికార పార్టీకి తొత్తులుగా కొందరు




## విద్యార్థులను అభినందించిన అసోసియేట్ డా. ఎల్. ఏడుకొండలు







బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల లో బిటెక్ ఫుడ్ టెక్నాలజీ నాలుగో సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థులు గేట్ 2024 ఫుడ్ టెక్నాలజీ విభాగంలో ఉత్తీర్ణత సాధించారు అని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎల్. ఏడుకొండలు తెలిపారు. గేట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా ర్యాంకింగ్ ఫలితాలను బట్టి ఐఐటి, ఎన్ఐటి, నిఫ్టెమ్ (తంజావూరు) లాంటి పేరు మోసిన విద్యాసంస్థలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి దోహదపడుతుందని తెలిపారు. కళాశాలకు చెందిన జి. సుమంత్ ర్యాంక్-3698, టి. శ్రీనివాస్ ర్యాంక్-3838, హెచ్. కశ్యప్ దొర ర్యాంక్-6582, పి.భాను ప్రత్యూష ర్యాంక్-7361, బి. లహరి ర్యాంక్- 9744 సాధించారు. తమ కళాశాల విద్యా ర్థులకు ఆలిండియా స్థాయిలో ర్యాంకులు రావడంతో కళాశాల అసోసియేట్ డీన్, కళాశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తపరుస్తూ విద్యార్థులను అభినందించారు.

## ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం




కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పి.హెచ్.సి ల పరిధిలోని నిర్వహిస్తున్న 104 సేవలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్యతేజ,డాక్టర్ సంధ్య తెలిపారు గురువారం అవులవారిపాలెం లో104 వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో బీపీ ,షుగర్, గర్భిణీ స్త్రీలకు హెచ్ బి,ఆర్ బి ఎస్,బిపి,ఈసీజీ,పలు పరీక్షలు నిర్వహించారు ఇతరవ్యాధులకు సంబంధించి116 మందికి ఉచిత సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పీ సంధ్య, ఏఎన్ఎం మేరిమ్మ ,ఎమ్ పి హెచ్ ఈ ఓ బుచ్చి బాబు, సీ హెచ్ ఓ విజయ లక్ష్మి,ఎం పీ హెచ్ ఓ శ్రీనివాసరావు ,ఆశా వర్కర్లు అన్నమ్మ తిరుపతమ్మ,మంగమ్మ 104 సిబ్బంది కుటుంబరెడ్డి, రవి వరప్రసాద్ పాల్గొన్నారు.శుక్రవారం కిస్కిందపాలెంలో 104 వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు.

## వనరుల వితరణ ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గ్రామీణ మహిళలకు కుటుంబ ఆర్థిక సుస్థిరత, నైపుణ్యముతో కూడిన ఉపాధి కల్పన ద్వారా సాధ్యమని తెలియచేస్తూ క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమములలో భాగముగా నేడు దినసరి ఆదాయముపై జీవనం సాగించే పులి మరియమ్మకి, చేనేత వృత్తి ఆదారిత కుటుంబం ఐనవోలు సత్యవతి కి ఉచిత కుట్టు మిషన్లు అందించారు ఎస్ టు నీడి ఫౌండేషన్ కార్యనిర్వాహకురాలు రమ్య పావని తోట సంభాషిస్తూ,ఆకలి వేసేవారికి భోజనం అందించడము, ఉపాధి కోసం ఎదురు చూసేవారికి నైపుణ్యాన్ని మరియు వనరులను అందించడం ఉపాధి మార్గాలను ఏర్పరచడం సంస్థ యొక్క ముఖ్య ఉదేశ్యము అని తెలియచేసారు. కుట్టు శిక్షణలో 25 సంవత్సరముల అపార అనుభవము ఉన్న శిక్షకురాలు కుండేటి శివ కుమారి, మద్దిబోయిన స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులందరూ ఎన్ఐసి పోర్టల్ లో మీ వివరాలు నమోదు చేయండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




బాపట్ల, మేజర్‌న్యూస్: రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమలలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం ఉండ రాదని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్చరించారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాలలోనైనా ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నట్లు ఫిర్యాదులు వస్తే తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు ప్రభుత్వ ఉద్యోగులను బదిలీలు, డిప్యూటేషన్ పై పంపడం వంటివి ఎట్టి పరిస్థితుల్లో చేయరాదన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను ఎన్ఐసి పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటివం కు 12,927 మంది ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను పోర్టల్ లో పొందుపరిచామన్నారు. మిగిలి పోయిన వారి వివరాలను తక్షణమే నిక్షిప్తం చేయాలని, ఒప్పంద ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను సైతం ఇందులో నమోదు చేయాలన్నారు. ఉద్యోగుల వివరాలు ఖచ్చితత్వంగా ఉండాలని ఆయన సూచిం చారు. ఎన్నికల విధుల నుంచి ఉద్యోగులకు ఎలాంటి మినహాయింపు లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చేశారు. అత్యవసర సేవలు అందించే వైద్య ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక, అగ్నిమాపక శాఖలకు మాత్రమే మినహాయింపులు ఉన్నాయన్నారు. మినహాయింపులు కోరుతూ 875 దరఖాస్తులు వచ్చాయన్నారు. వారి దరఖాస్తుల పరిశీలనకు జిల్లా రెవిన్యూ అధికారి,వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డీఈవో, డి ఎల్ డి వో లను నియమిస్తున్నట్లు ప్రకటించారు. సధరు అధికారులు ధ్రువీకరించిన వారికి మాత్రమే మినహాయింపులు ఉంటాయని, లేకుంటే ఎన్నికల విధులు ఖచ్చితంగా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా యంత్రాంగం సహకరించాలని ఆయన కోరారు.ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక పోలింగ్ కేంద్రంలో పూర్తిగా విభిన్న ప్రతిభావంతులనే నియమించాలని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఉన్నాయని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతులైన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల విధులు కేటాయిస్తామన్నారు. బాప ట్ల జిల్లాలోని 25 మండలాలలో పనిచేస్తున్న ఉద్యో గులందరి వివరాలను ఎన్ ఐ సి పోర్టల్ లో నమోదు నమోదు చేసిన తదుపరి అధికారులు ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగు లకు ఎలాంటి మినహాయింపులు లేవన్నారు. ఎన్నికల విధులకు గైర్హాజరైతే అలాంటి ఉ ద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హె చ్చరించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సి హెచ్ సత్తి బాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ఇందిరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం నాడు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు చాలా ప్రాధా న్యం ఉందని లేబర్ ఆఫీసర్.ఎం. బాలు పేర్కొన్నారు. ఓటు హక్కును యువత వినియోగించు కోవాలని సూచించారు. గురువారం స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు స్వీప్ ఆధ్వ ర్యంలో ఓటు హక్కు, ఈవీఎం, వీవీ ప్యాట్స్పు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ డ్. ఉష ఈశ్వరన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు ఊపిరి లాంటిదన్నారు. ఓటు హక్కు కలిగి ఉండటం పౌరుల ప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై విద్యా ర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం. విభాగాధిపతులు కె.సురేంద్ర రెడ్డీ,జై.సాయిబాబా, పుష్పలత, నసీమా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20 మంది వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం, కర్లపాలెం పంచాయతీ బొద్దుకురివారిపాలెంకు చెందిన 20మంది వైసిపీ నాయకులు, కార్యకర్తలు కర్లపాలెం 9వ వార్డు మెంబర్ కొండమూది పద్మావతి ఆధ్వర్యంలో కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియో జకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలు గుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.పేర్లి వంశి, పేర్లి సునీల్, కొండమూది చంటి,కొండమూది నాగేశ్వ రావు, కొండమూది బేబీ రావు, షేక్ షఫీ, సలగల రావు,బెజ్జం సునీత, బెజ్జం సుదర్శన చంద్, చిలకమ్మ, షేక్ కాలేషా, నాగ లక్ష్మి, యేసు బాబు, గాయత్రి, కొండముది మాధవి కొండముది అను, సుబ్బారెడ్డి, సలగల సూరజ్, మాణిక్య రావు తదితరులు పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై .భూపతిరావు, నక్కల వెంకటస్వామి ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, పిట్ల వసంతరెడ్డి, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి ,రఫి ,కట్టా సుజాత ,బొడ్డుకురి విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రాజకీయ పార్టీ వారు ఎన్నికల నిబంధనలను పాటించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్డిఓ హేలా షారోన్ కోరారు. గురువారం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలంటే ఎవరూ అందోళన చెందవద్దని, ఏప్రిల్ 15వ తేదీ వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయనున్నట్లు చెప్పారు. మోడల్ కోడ్‌ను పాటించాలన్నారు. తుది ఓటరు జాబితాలో ఎవరిదైనా ఓటు హక్కు లేకపోతే బూత్ లెవల్ ఎలక్ట్రోరల్ ఏజెంట్, రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా చేస్తే సీ విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, వంద నిమిషాల్లో ఫిర్యాదును పరిశీలించి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చే విషయంలో డీపీఆర్వో ఆధ్వర్యంలో ఏర్పాటైన ఎంసీఎంసీకి సమాచారం ఇవ్వాలన్నారు. దాని అనుమతితోనే పబ్లిష్ చేయించుకోవాలన్నారు. కరపత్రా లు, పోస్టర్లపై కచ్చితంగాముద్రించిన వారిపేరు ఫోన్ నంబరు ఉండాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో రాజకీయ పార్టీల నాయకులు యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేయవద్దని, అనవసరపు మేసేజ్‌లతో ఇబ్బందులకు గురికావద్దని అన్నారు. యువత కేసులపాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని, కేసులు నమోదైతే భవిష్యత్‌లో ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.టి.మురళి కృష్ణ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన బొల్లెద్దు గోపీనాథ్



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్ర మైన వేమూరుకు చెందిన పలువురు నాయకులు వేమూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వరుకూటి అశోక్ బాబు సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వేమూరుకు చెందిన బొల్లెద్దు గోపీనాథ్, వరహపు రానికి చెందిన గద్దె దేవదాస్,గుండాల సుధాకర్, నండూరి ఇంద్ర లు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్ ఛార్జ్ అశోక్ బాబు సమక్షం లో,మాజీ ఎంపీపీ దాసరి ముత్తయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయానికి వెళ్లి వైసీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, జగనన్న పై అభిమానంతో పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వీరితోపాటు పార్టీ నాయకులు బుస్సా బుజ్జి,గుమ్మడి వీరబాబు, గవాస్కర్,మంత్రయ్య, కంచర్ల శ్రీనివాసరావు, బాబు తదితరులున్నారు.

## కాంగ్రెస్‌కి గ్రేస్ పెంచుతున్నా పటాన్ రాజేష్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ఆసోధి వారిపాలెం గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తో కలిసి కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి కృషి చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యక్రమంలో పటాన్ రాజేష్, బడే శ్రీనివాసరెడ్డి, మండల ప్రెసి డెంట్ పల్లపట్ల శంకర్ రెడ్డి, సీనియర్ నాయ కులు చింతా.బాబు రావు, సాగర్ శీలం, నజీర్, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# మా నాన్నను గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తారు

## మాజీ ఎమ్మెల్యే కందుల తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ ప్రజలు తన తండ్రి కందుల నారాయణ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి అన్నారు. గురువారం 7,8వ వార్డులో ఆయన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొ న్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్‌రెడ్డికి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది, హారతులు పట్టారు. తొలుత కందుల విగ్నేష్ రెడ్డికి పలువురు టిడిపి నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు, స్వర్ణగీత, మాజీ శివాల యం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా



ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్, గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మహిళా, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ నాయకులు మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం, మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, మైనారిటీ సెల్ నాయకులు షేక్ మౌలాలి, షేక్ షాహీద్, వీరిశెట్టి సురేష్, మైనార్టీ నాయకులు ఖల్నాయక్, షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ, ముల్లా బుచ్చిబాబు, ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళ పల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా, డి.మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఏజె సొల్యూషన్స్ సేవలు అభినందనీయం

## సబ్ జైల్ పక్కన చలివేంద్రాన్ని ప్రారంభించిన బాలినేని ప్రణీత్‌రెడ్డి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏజె సొల్యూషన్స్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ వారి ఆధ్వర్యంలో సబ్ జెయిల్ ప్రక్కన పాత స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైసిపి యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా ప్రణీత్‌రెడ్డిని ఏజె సొల్యూషన్స్ డైరెక్టర్ ప్రియా సాదర స్వాగతం పలికారు. చలివేంద్రం ప్రారంభోత్సవం అనంతరం ఆయన చేతుల మీదగా మహిళలకు, పిల్లలకు, ఆటో కార్మికులకు మజ్జిగ, చల్లటి మంచినీరు అందించారు. ఒంగోలులో ప్రతి సంవత్సరం ఏజె సొల్యూషన్స్ పాదచారులకు దాహర్తి తీరుస్తున్న ఏజె సొల్యూషన్స్ డైరెక్టర్ ప్రియాని అభినందిస్తున్నానన్నారు. ముఖ్యంగా మజ్జిగ త్రాగిన పాదచారులు ఎండలు మండుతున్న ఈ సమయంలో స్కూల్‌లకు వెళ్లే పిల్లల కొరకు రైల్వే స్టేషన్‌కు వెళ్ళేవారికి చాలా ఉపయోగంగా ఉంటుందని ఈ చలివేంద్రం ఏర్పాటుచేయటం నిర్వహకులను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లం దీపక్ సాహిత్య, కాకుమాను సునీల్, యం సూర్య రాజేష్, చిక్కాల కిరణ్ కుమార్, మన్నం సుదీర్ కుమార్, సయ్యద్ అమిత్, దొంత శ్రీను, బాలు బ్రదర్ మహిళలు స్నేహితులు పాదచారులు పాల్గొన్నారు.

# ఖాకీకి కనికరం లేదు.. వైద్యునికి బాధ్యత లేదు

**మొదటి పేజీ తరువాయి** రిమ్స్ సిఎంవో బాష వైద్య వృత్తికే మచ్చ తెచ్చేలా వ్యవహరించారు. వివరాల్లోకి వెళితే... బల్లికురవకు చెందిన 66 ఏళ్ల శానంపూడి హనుమంతరావుపై బల్లికురవ ఎస్ఐ నాగశివారెడ్డి రెండు రోజుల క్రితం చేయి చేసుకున్నారు. తన కిరాణా దుకాణం వద్ద జరిగిన ఈ ఘటనతో ఆ వృద్ధుడు మస్తాపానికి గురయ్యాడు. అంతేకాకుండా స్టేషన్‌కు తీసుకెళ్లి అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తున్నట్లు కేసు నమోదు చేశారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన పెద్దాయన అస్వస్థతకు గురికావడంతో బంధువులు అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుండెల్లో నొప్పి ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. ఈ విషయాన్ని స్టేషన్‌కు సమాచారం అందించారు. ఎస్ఐ ఒత్తిడితో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించి ఫిర్యాదు తీసుకోలేదు. అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తూ 'స్టేట్మెంట్ నాట్ రికార్డెడ్' అని పత్రంలో రాసి పంపారు.

### రిమ్స్ సిఎంవో భాష జిమ్మిక్కులు

అద్దంకి వైసిపి నేతల ఒత్తిళ్ళు, ఎస్ఐ ఆపదలో పడకుండా కాపాడేందుకు రిమ్స్ వైద్యశాల సిఎంవో బాష తన జిమ్మిక్కులకు పదనుపెట్టారు. బాధితుని మెడికల్ ఫారంలో ఉన్న 'స్టేట్మెంట్ నాట్ రికార్డెడ్'లో 'నాట్' కొట్టేశారు. రిమ్స్ అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం ఇవ్వకుండా పెద్దాయన్ను రిమ్స్ నుంచి బయటకు పంపించే ప్లాన్ వేశారు. నీకు ఆరోగ్యం బాగానే ఉంది, ఇంటికి వెళ్లాలంటూ బలవంతం చేశారు. గుండె నొప్పితో అల్లాడిపోతున్న వృద్ధుడిని పట్టించుకోకుండా, వైద్యం అందించకుండా బయటకు వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేశారు. విషయం తెలిసి అక్కడకు చేరుకుని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై కూడా చిర్రుబుర్రులాడారు. తాను టిడిపి సానుభూతిపరుడుననే ఉద్దేశ్యంతోనే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని బాధితుడు మీడియా ముందు వాపోయారు.

# మొక్కలు నాటించి వైద్య విద్యార్థులకు ఆహ్వానం

## సస్పెన్షన్ ముగిసిన విద్యార్థులు తిరిగి తరగతులకు హాజరు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలలో అరుదైన సంఘటన చోటచేసుకుంది. తిరిగి తరగతులకు హాజరవుతున్న వైద్య విద్యార్థులకి ప్రిన్సిపాల్ డా ఏ. ఏడుకొండల రావు అధ్వర్యంలో మొక్కలు నాటించి ఆహ్వానించారు. మంచి సంప్రదాయ పద్దతులు అందరినీ. కలిసి మెలసి వుండేలా చేస్తాయని, ఇలా ఏర్పాటు చేశామని, జీవితంలో చిన్న ఘటనల్లగే చూస్తామని, ప్రతి ఒక్కరూ మంచి భవిష్యత్ వైపు అడుగులు వేయాలని ఆయన విద్యార్థులకి సూచించారు. జిజిహెచ్ సూపరిండెంట్ డా. భగవాన్ నాయక్, విభాగ అధిపతులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తోటి స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అందరూ కలసి మెలసి కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్ష వెళ్ళబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. బి.తిరుమలరావు, సిఎస్ఆర్ఎంవో డా హను మంతరావు, డా. సుధాకర్ బాబు, ఏఆర్ఎంవో డా. అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ఒంగోలు లాయర్ పేట శ్రీ సద్గురు సాయినాథ మందిరం వద్ద పేదవారికి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో గుంటూరు వెంకటేశ్వర్లు వారి సతీమణి దీపిక, శ్రీపోతులూరి శివబ్రహ్మాచార్యులు, వంకేశ్వరం, గోవింద్, తదితరులు పాల్గొ న్నారు. సహకరించిన వారికి శ్రీ విశ్వవికాస భారతిసేవాసంస్థ గౌరవ కార్య వర్గసభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



# కవిత్వం సమాజానికి దిక్సూచి కావాలి:నూనె అంకమ్మరావు





## ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మల్లయ్య లింగం భవన్లో గురువారం సాయంత్రం కళామిత్రమండలి జాతీయ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్య క్షులు డా.నూనె అంకమ్మరావు మాట్లాడుతూ కవికి వర్తమానాన్నే కాకుండా గతాన్ని ,ఆగతాన్ని కూడా దర్శించే నేర్పు ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు, భాషా విభూషణ డా.నాగభైరవ ఆదినారాయణ మాట్లా డుతూ కవి సమాజానికి దిక్సూచి లాంటి వాడని, కవియైన వాడికి దర్శనం,ప్రకటనం, సృజనాత్మకశక్తితోపాటు ఆలోచన, విశ్వాసం ఉండాలని, భావోద్రేకమే కవిత్వానికి ప్రాణమని పేర్కొన్నారు .ప్రముఖ సాహితీవేత్త, సంగీత విద్వాంసులు, కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రసంగిస్తూ మనిషిని సంస్కరించి, చైతన్యపరచి ముందుకు నడిపించేదే కవిత్వం లక్షణంగా ఉంటుందని ఉద్ఘాటిం చారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవా ధ్యక్షురాలు తేళ్ళ అరుణ కవిత్వం గురించి వివరిస్తూ ఆలోచనాత్మకంగా అంతరాంతర జ్యోతి స్సీమలను బహిర్గతం చేసే విధంగా ఉండాలని తెలియజేశారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న సంస్థ కార్యదర్శి శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి, కుర్రా ప్రసాద్ బాబు,మిడసల మల్లిఖార్జునరావు, డా సంతవేలూరి కోటేశ్వరరావులు ప్రసంగిం చారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖ భావకవి శ్రీ కోరిశెపాటి బాలకృష్ణారెడ్డి, విశ్రాంత న్యాయమూర్తిని, డా.డి.ధాత్రి కుమారి,తెలుగు భాషా పరిశోధకురాలును కళామిత్ర ప్రతిభా పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులందరూ తమ కవితా గానంతో చక్కగా అలరించారు. ఈ కార్యక్రమాన్ని యు.వి. రత్నం, డా. మున్నంగి రాజకుమారి, ఓరుగంటి ప్రసాద్, పి.వి. సురేష్, యువ కవయిత్రి బీరం అరుణ తదితరులు పర్యవేక్షించారు.

ఈ కవిసమ్మేళనంలో కనమాల రాఘవులు, శేషగిరి, యం.సూర్యకుమారి, పరాంకుశం కృష్ణవేణి, డి.వి.యస్. రామాచార్యులు, గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్, కేయస్వీ ప్రసాద్, పల్లపోలు నాగమనోహర లోహియా, జంధ్యాల కామేశ్వరి, తెలుగు పండితులు భాస్కర్, సిహెచ్.లక్ష్మణ్ మహేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్లు తెలుగుదేశంలోకి చేరిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీకి చెందిన 6 గురు నూతన ఓటర్లు తెలుగుదేశం పార్టీలోకి గురువారం చేరారు. కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు.ఇందిరానగర్ కు చెందిన నూతన ఓటర్లు గాయత్రి ,బెజ్జం సుదర్శన్ చంద్ ,మార్పు శోభన్ ,సలగలరావు,పేరలి వంశీ, సుబ్బారెడ్డి తదితరులను సాధరంగా ఆహ్వానించి అభినందించారు.

## చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలి: గద్దె ఏడుకొండలు



పామూరు, మేజర్‌న్యూస్ : పౌష్టికాహార లోపం లేకుండా అందరూ కూడా సరైన పౌష్టికాహారం తీసుకోవాలని చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలి జిల్లా వైద్యాధికారి గద్దె ఏడుకొండలు అన్నారు. పోషన్ పక్వాడ్ శిబిరం పట్టణంలోని అంకాలమ్మ వీధిలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి కుందూరు కల్పనా రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు లోని 19, 20 వార్డులలో ఎమ్మెల్యే కుందూరు. నాగార్జున రెడ్డి సతీమణి కల్పన రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేపీ నాగార్జున రెడ్డికి గిద్దలూరు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నిరంతరం ప్రజల మధ్యలో ఉండే నాయకుడిని గెలిపించాలన్నారు.

## దేవాన్ష్ జన్మదిన సందర్భంగా అన్న కాంటీన్ లో అన్నదాన కార్యక్రమం



కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కొనసాగుతున్న అన్న కాంటీన్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనయుడు మాస్టర్ నారా దేవాన్ష్ జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. నారా దేవాన్ష్ జన్మదిన సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఒకరోజు అన్నదాన కార్యక్రమంకు గాను 38 లక్షల రూపాయలు అలాగే కనిగిరిలో నిర్వహిస్తున్న అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం చేసేందుకు 20వేల రూపాయలు విరాళం అందజేయగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి లక్ష్మయ్య, నజీముద్దీన్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ వ్యవస్థగా ఉన్న జర్నలిజంపై దాడికి పాల్పడటం రాక్షసత్వం అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా విమర్శించారు.బుధవారం భట్టిప్రోలు మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు వార్తా సేకరణకు వెళ్లిన ప్రముఖ దిన పత్రిక విలేఖరిపై వైసీపీ కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడిన నేపథ్యంలో గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పలువురు నల్లరిబ్బన్లు ధరించి, ప్లకార్డులు చేతబట్టి,నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ వార్తా సేకరణకు వెళ్లిన విలేకరిపై,వేమూరు వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు సమక్షంలో,అక్కడున్న ఆయన అనుచరులు దాడికి దిగటం హేయమైన చర్యని అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ,శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ,లతో పాటు నాలుగవ వ్యవస్థ మీడియా, అటువంటి మీడియా వ్యవస్థలపై,జర్నలిస్టులపై దాడులు చేయటమంటే,ప్రజాస్వామ్యం పై దాడి చేయడమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రిక వ్యవస్థను హరిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ 2430 తెచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు వ్రాస్తే,అటువంటి మీడియా సంస్థలపై,జర్నలిస్టులపై పరువు నష్టం కేసులు పెట్టమని ప్రభుత్వ అధికా రులకు ఉత్తర్వులు ఇవ్వటం అంటే ప్రజాస్వామ్యాన్ని హరించటమేనన్నారు. అదే రోజు కర్నూలు జిల్లా మద్దికేర ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పై అధికార పార్టీ గుండాలు దాడులు చేశారన్నారు.అధికార పార్టీకి వ్యతిరేకంగా వార్తలు వ్రాస్తే జీర్ణించుకోలేని అధికార పార్టీ నాయ కులు,కార్యకర్తలు దాడులకు దిగటం అనైతిక మన్నారు.అప్రజా స్వామీకం,ప్రజాస్వామ్య విలువలు లేని,పత్రికా స్వేచ్ఛను హరించే ఈ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరలో ఉన్నాయని,ఇటువంటి దౌర్జన్యాలకు ఒడిగట్టిన అధికార పార్టీ నాయకులు కార్యకర్తలను కఠినంగా శిక్షించి, ఇకముందు ఇటువం టివి జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పలువురు డిమాండ్ చేశారు. సమా వేశంలో బట్టు మల్లికార్జున రావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, యడ్ల జయ శీలరావు,కనపర్తి సుందరరా వు,యాకత్ అలి బేగ్, డొక్కు శ్రీనివాస రావు,కటకం కుమారస్వామి, జంగం శ్యాం సన్, ఇబ్రహీంబేగ్, బుజ్జి,ఆదిన బసవ పున్నయ్య, ఇంతి యాజ్,యార్లగడ్డ పాండు రంగారా వు,వేల్పూరి నాగేశ్వ రరావు,కలాం,లంకా ప్రసాద్, ఇర్ఫాన్ బేగ్, సుబ్బు,మరియు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మతల్లి దేవస్థానం ప్రతిష్ఠ ఉత్సవాలు



:సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో డిజిపేట రహదారి కస్తూర్బా గాంధీ పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి దేవస్థానం విగ్రహప్రతిష్ఠ ఉత్సవాలు బుధవారం వేదమంత్రాలమధ్య ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా కలశ మండపారాధన హెూమపూజలు నిర్వహించి అమ్మవారి ప్రతిష్ఠ విగ్రహానికి అభిషేకాలు పూజలు నిర్వహిం చారు. గురువారం ఉదయం ఉభయదాతలచే వేదపం డితులు బ్రహ్మణోత్తములు వివిధ రకాల పూజలు హెూమాలు నిర్వహించి అనంతరం నూతన గంగమ్మతల్లి ఉత్సవ విగ్రహానికి బొల్లావులకు వివిధ పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టరుపై అమ్మవారిని ప్రతిష్ఠించి పట్టణంలో మేళతాళాలు తప్పెట్లు వాయిద్యాలు బాణసంచా కాల్చుతూ దేవతల ఇష్టంగా భావించే బొల్లావులను ఎత్తుకుని నృత్యంచేస్తూ భక్తుల నినాదాలతో పట్టణంలో ప్రధాన రహదారి వెంబడి గంగమ్మతల్లి ఉత్సవ విగ్రహాన్ని దేవస్థానం వరకు ఊరేగింపు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో దేవస్థానం కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# నవరత్నాల అమలుతో వైఎస్ఆర్సీపీ విజయానికి బాటలు



మార్కాపురం,మేజర్‌న్యూస్: పేద ప్రజానీకం అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయానికి బాటలుగా మారనున్నాయని ఏపీఐఐసి చైర్మన్ ప్రకాశం జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. గురువారం మార్కాపురం మండలం లోని కొత్తపల్లె ,కొలభీ మునిపాడుగ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోనే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథం గా భావించి అమలు చేసిందన్నారు. నవరత్నాలు అమలుతో పాటు హామీ ఇవ్వని పథకంలో సైతం అమలు చేసి ప్రజల మనస్సులో చేరగని ముద్ర వేసుకుందన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అందించి అర్హత గల ప్రతి లబ్ధిదారునికి మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలుని చూసి ఓర్వలేని టిడిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేసే విధంగా పరిపాల సాగించిన వైఎస్ఆర్సిపి కి ఎలా ఉన్నా ఎన్నికల్లో ప్రజలంతా అండగా నిలిచి ఘనవిజయాన్ని చేకూర్చాలని కోరారు. రేపు జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, పార్టీ నాయకులు బండి కృష్ణారెడ్డి, రమణారెడ్డి,గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలలు,తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ పాలిటెక్నిక్ అధ్యాపకుని సస్పెన్షన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ అధ్యపకునిగా డిప్లొమా మెకానికల్ విభాగంలో పనిచేయుచున్న కొత్తమాసు. బాలాజీని, విద్యార్థి బొనిగల నవదీప్ కుమార్ పట్ల అనుచితముగా ప్రవర్తించడం చేత, కాలేజీ విధుల నుండి సస్పెండ్ చేయడం మరియు విచారణకు ఆదేశించడం జరిగినదని ప్రిన్సిపాల్ డా.నజీర్ తెలిపారు. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కౌన్సిల్లింగ్ చేసే ప్రక్రియలో భాగంగా సదరు అద్యాపకుడు విచక్షణ కోల్పోయి దుర్భాష లాడుతూ, చేయి చేసుకోవడం జరిగినది. దీనిమీద సత్వర విచారణ కమిటీని నియ మిస్తూ ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థి వున్న ఏరియా వైద్యశాలలో సందర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయడం జరిగినది. ఈ సంద ర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా.రవి కుమార్ గారు విద్యార్థి తల్లి దండ్రులకు తగు న్యాయం సత్వరమే చేస్తామని హెూమీ ఇచ్చారు.

# పోషకాహార పక్షోత్సవాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామ సచివాలయంలో ఐసీడీస్ గణపవరం ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషక పక్వాడా సింబల్ ను ప్రదర్శించారు. గర్భిణీలు, బాలింతలు ,కిశోరి బాలికలు తీసుకొనే ఆహారంలో పోషక విలువలు అయిన ఆకుకూరలు, పాలు ,గ్రుడ్లు ,చిరుధాన్యలు ఉండే విధంగా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి పావని ,అంగన్వాడీ కార్యకర్తలు ఎన్ వి పద్మ ,పెదమల్లు రాజ్యలక్ష్మి , కాగిత కస్తూరి ,ఎం. రాజ్యలక్ష్మి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనంద్ బాబు కోసం టీడీపీ నాయకుల ప్రచారం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని తోకలవానిపాలెం, తురక పాలెం గ్రామాల్లో గురువారం సాయం త్రం టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి పోలేట్ బ్యూరో సభ్యులు నక్కాఆనంద్ బాబు గెలుపు కోసం ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ మేని ఫెస్టో ముద్రించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆనంద్ బాబుని గెలిపించాలం టూప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమం లో కొల్లూరు మం డలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లుమైనేని మురళీకృష్ణ ,డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, సుంకర రాం బాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు కోగంటి శివ, గుమ్మడి వెంకటేశ్వరరావు, సంగం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగ వాన్,యలవర్తి కోటేశ్వరరావు, వేముల పల్లి మోహన్ కృష్ణ ,ధూళిపూడి కృష్ణ, బుర్రే జగన్, తోట సాంబయ్య , మున్న ంగి విజయ్, సుంకర శ్రీనివాస్ , బోయ పాటి తేజ, కొల్లి శివరామకృష్ణ,, సుంకర రమేష్ , మోర్ల వెంకటేశ్వరరావు, సిగిరి శెట్టిరాఘవ రావు, ఆలూరి సుందర్రావు ,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో 2,96,000 పరిహారం

**- ఒక సంవత్సరం జైలు శిక్ష**

కనిగిరి ,మేజర్‌న్యూస్: కనిగిరికి చెందిన షేక్ నాయబ్ రసూల్ అనే వ్యక్తి ముదిరెడ్డి చలమారెడ్డి అనే వ్యక్తి వద్ద 2 లక్షల రూపాయలు అప్పు తీసుకొని దాని తాలూకా 2,96,000 ఒక చెక్కును ఇవ్వడం జరిగింది.సదరు చలమారెడ్డి చెక్కును బ్యాంకులో వేయగా ఆ చెక్కు బౌన్స్ అయ్యింది .చెక్కు బౌన్స్ కేసుకు సంభందించి ఏడు సంవత్సరాలుగా విచారణ జరిగి కనిగిరి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కె భరత్ చంద్ర నిందితుడు షేక్ నాయబ్ రసూల్ కు ఒక సంవ త్సరం జైలు శిక్ష 2,96,000 నష్ట పరిహారం విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు.

## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలి: వైసీపీ నేత అశోక్ బాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయటం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం మండలంలోని బలిజేపల్లి, పెనుమర్రు,అబ్బన గూడవల్లి,గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా గ్రామంలో పర్యటిస్తూ కుటుంబాలను సందర్శిస్తూ ఓట్లు అభ్యర్థించారు.రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని తిరిగి మరల అధికారంలోకి తేవడం ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దవుతాయని గుర్తు చేశారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని వివరించారు. ఆయన వెంట పార్టీ నాయకులు బొల్లిముంత ఏడుకొండలు,ఎంపీపీ యల్లమాటి మోహన్, గాజుల భాను ప్రకాష్, దాసరి ముత్తయ్య, సాంబశివ రావు,వాసు, గోపాలం రాము,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివపార్వతి,అనిల్,ఏసోబు,అబ్బన గూడవల్లి సర్పంచ్ రాంబాబు, పెనుమరు సర్పంచ్ కొక్కిలిగడ్డ సుమతి, ఎంపీ టీసీ సభ్యురాలు లక్ష్మీనగరాజకు మారి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి రత్నం సేవలు అభినందనీయం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పుగంగవరం ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ పని చేసిన బంక రత్నం సేవలు అభినందనీయమని జిల్లా వైద్యాధికారిని రాజ్యలక్ష్మీ గురువారం తెలిపారు. తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడేళ్ళ వైద్యాధికారిగా పని చేసిన రత్నం ఇటీవల ఉన్నత విద్య కొరకు వెళ్లారు. దీంతో ఆయన సేవలను గుర్తించిన స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వారి మన్ననలు పొందిన డాక్టర్ ఉన్నత విద్య ద్వారా మెరుగైన సేవలు అందించాలని కోరారు. వైద్య వృత్తితో ప్రజలకు దగ్గరై వారి మన్ననలు పొందడం మనందరం గర్వించదగిన విష యమన్నారు. తోటి ఉద్యోగులను సమన్వయం చేసు కొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి ఆరోగ్య కేం ద్రానికి మంచి పేరు తీసుకురావడం జరిగిందన్నారు. అనంతరం రత్నంను శాలువతో సన్మానించారు. కార్యక్ర మంలో వైద్యాధికారులు శ్రీకాంత్రెడ్డి, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీలు ఓటర్లను ప్రభావితం చేయరాదు



కొమరోలు, మేజర్‌న్యూస్: రాజకీయ పార్టీలు ఎన్నికల నియామావళి అమలులో ఉన్నందున ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎటువంటి కార్యక్రమాలు కూడా చేపట్టరాదని తాసిల్దార్ మల్లికార్జున నాయుడు గురువారం నాడు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థన మందిరాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో పార్టీ మీటింగులు పెట్టరాదని, అలాగే పబ్లిక్ మీటింగులు, ర్యాలీలు లాంటివి ఉన్నప్పుడు సువిధ యాప్ ద్వారా 48 గంటల ముందు పర్మిషన్లు తీసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. అలాగే ఉదయం 6 నుండి సాయంత్రం 10 గంటల్లోపు మాత్రమే ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాల్సి ఉంటుందని, అధికంగా వాహనాలను ఉపయోగించి ఎన్నికల నిబంధనలు ఉల్లంగించరాదని, వ్యక్తిగతమైన దూషణలకు పాల్పడకుండా, ఎన్నికల నియమావళి సక్రమంగా అమలు జరిగేలా అన్ని పార్టీలు సహకరించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో డిటి సలీం, పోలీస్ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం



సీఎస్ పురం, మేజర్‌న్యూస్: జన్యుపరమైన అదనపు క్రోమోజోమ్ కనిపెట్టిన సందర్భంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం గురువారం స్థానిక వి.ఆర్. నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవితకేంద్రంలో నిర్వహించారు. ఈసం దర్భంగా భవితకేంద్ర నిర్వాహకు లు రంజిత్, వెంకటరావు భవితకేంద్రంలోని పిల్లలకు తల్లిదండ్రులకు జన్యుపరమైన లోపాలు సమస్యల గురించి వివరించి అవగాహన కల్పించి జన్యుపరమైన సమ స్యలు రాకుం డా ముందస్తు తీసు కోవ లసిన జాగ్రత్తలు వివరిం చారు. అనం తరం జన్యుపరమైన లోపాల గురించి ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పిం చారు. ఈకార్యక్రమంలో స్థానిక పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వపు విద్యార్థులు వితరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థులు కట్టా సుబ్బారావు మరియు వారి బ్రదర్స్ కలిసి పలకలు పుస్తకాలు పాఠశాలకు టేబుల్స్ చేర్స్ వారి తండ్రిగారైన కట్ట తిరుపతయ్య జ్ఞాపకార్థం పంపిణీ చేసినారు విద్యా ర్థులకు వారి తల్లిదండ్రులకు గ్రామ స్తులు భోజనం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట సుబ్బా రావు వారి కుటుంబ సభ్యులు పాఠ శాల హెచ్ ఎం వైశాంతి ఉపాధ్యా యు లు ఏబేలు రిటైర్డ్ ఉపాధ్యాయిని భాగ్యలక్ష్మి రెడ్డెం తిరుపతమ్మ వై సుబ్బారెడ్డి చెన్నంపల్లి హెచ్ఎం డి హరి కేసులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు లో ప్రచారం నిర్వహించిన అశోక్ బాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు గురువారం ప్రచారం ముమ్మరం చేశారు. మేమకమై మీలో నేను ఒకడినే అంటూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ ప్రతి గడపలో అడుగుపెట్టి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటు ప్రజలలో తనకంటూ మంచి అభిప్రాయాన్ని సంపాదించు కుంటూ ముందుకు నడుస్తున్నారుఅశోక్ బాబు.గ్రామంలో ఉన్న సమస్యలను స్థానికులతో కలిసి మాట్లాడి తెలుసు కున్నరు. రానున్న రోజుల్లో ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాట ఇచ్చారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ,తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలిత కుమారి, గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బలిజలను బలి చేసిన జగన్: వేల్పూరి శ్రీనివాసరావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరిగిన 2019 ఎన్నికల్లో లో బలిజ కులస్తుల ఓటు వల్ల సిఎం గా ఎంపికైన వైయస్ జగన్, ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బలిజ కులస్తులు మీద అనేక దాడులకు కుట్ర దారుడు గా మారడం సిగ్గుచేటని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు ఆరోపిం చారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన జగన్, కార్పొరేషన్ లో 10 జిల్లాలోని బలిజ కుల సోదరులకు అవకాశం ఇవ్వకుండా, కాపు,బలిజ లకు మధ్య జగన్ చిచ్చు పెట్టడం,బలిజ వారిని వర్గ శత్రువులు గా సిఎం జగన్ చూడడం రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్న విషయం వాస్తవమేనని శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల్లో అత్యధిక జనాభా కలిగిన బలిజ కులానికి 74 శాసనసభ స్థానాల్లో ఒక్కటి కూడా కేటాయించలేదని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.సిఎం గా అన్ని వర్గాలకు న్యాయం చేయాలి, కాని జగన్ కేవలం తన సిండికేట్ కు మాత్రమే సహకారం అందిస్తున్నారని శ్రీనివాస రావు విమర్శించారు.రాయలసీమ లో సామాజిక న్యాయం,సమాధి చేసిన సిఎంగా,రాష్ట్రంలో ఉన్న 225 కులాలకు 224 కులాల వారిని నమ్మించి మోసం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు.కొంత మంది కాపు నేతలు గా ముసుగు వేసుకుని, జగన్ కు మద్దతు ఇవ్వడం కుల ద్రోహమ ని శ్రీనివాసరావు పేర్కొన్నారు.జగన్ పాలన అంతం కు 224 కులాలు కృషి చేయాలని సూచించారు. రాజ్యాధికారం లో భాగస్వామ్యం లేని కులాలు 2024 తరువాత అంతం అవ్వడం ఖాయమని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇరగా రెడ్డి పల్లి లో పందెం రాయుళ్ల అరెస్ట్



హనుమంతునిపాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇరగారెడ్డిపల్లి గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న ముఠాను హనుమంతుని పాడు ఎస్ పులి శివ నాగరాజు దాడులు నిర్వహించి 10 మందిని పట్టుకున్నారు 2 కోళ్లతో పాటు 11,500 నగదు 5 బైక్లు, 9 మొబైల్స్ 12 కత్తులు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామని మండలంలోని ప్రతి ఒక్కరు పేకాట కోడిపందాలు దొంగతనాలు గురించి తెలిసినవారు తగిన సమాచారం పోలీసు వారికి తెలియజేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## పోలీసులసరిహద్దుల్లో వాహనాల తనిఖీలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ రాష్ట్రవ్యాప్తంగాఅమలు కావడంతో ప్రత్యేకమైన చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి పోలీసులు వాహనాల కదలికలను తనిఖీలను ప్రత్యేక నిఘా తో ముమ్మరంగా చేపట్టారు.గుంటూరు బాపట్ల జిల్లాల సరిహద్దుల్లోని పిట్టల వాని పాలెం మండల పరిధిలోని సంగుపాలెం కోడూరు ప్రధాన రహదారి వద్ద బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో చందోలు ఎస్ఐ అనిల్ కుమార్ పోలీసులు సిబ్బందితో గురువారం వాహనాల తనిఖీలను నిర్వహించారు.ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

## గర్భిణీ మహిళకు రక్తదానం చేసిన రక్తదాత

- ఎంపీటీసీ ఆకుపాటి పిలుపు మేరకు రక్తదానం చేసిన మల్లేష్



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రజా వైద్యశాలలో చికిత్స పొందుతున్న గర్భిని మహిళలకు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు తెలపడంతో విషయం తెలు సుకున్న టిడిపి యువ నేత పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ పిలుపుమేరకు రక్తదాత మందపల్లి మల్లేష్ గర్భిని మహిళలకు రక్తదానం అందజేశారు. ఆకుపాటి వెంకటేష్ కు ఒక ఫోన్ కాల్ చేయగానే మానవతా దృక్పథంతో స్పం దించి రక్తదానం కు ముందుకు వచ్చి రక్త దాత చేత రక్తదానం చేయించ డం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమ లో ల్యాబ్ మోహన్ రావు, బండి రమే ష్, కటకం భాను, షేక్. అఫ్రీద్, దీప్ సింగ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో

# వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు





పంగులూరు, మేజర్‌న్యూస్: జొన్నతాళి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసిపి వీడి తెలుగుదేశంపార్టీలో చేరిన కొరిశపాడు మండలం బొడ్డువాని పాలెం గ్రామ సర్పంచ్ నేరెళ్ళ తదితరులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా..ఐదేళ్లుగా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. రాష్ట్రంలోని ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ ఇలా అన్నింట్లో దోపిడికి పాల్పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అక్రమంగా సంపాదించిన సొమ్ముతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రైవేటు వ్యక్తులకు చెందిన ఆస్తులు సైతం దోచుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి నాగేశ్వరావు , మాజీ సర్పంచ్ ఆరుమళ్ళ సంతోషం,వార్డు సభ్యులు గుమ్మడిల్ల బ్రహ్మయ్య , కోంద్రు రజిత,పూరిమెట్ల సుభాషిణి, మానికొండ స్రవంతి, మరియు పబ్బా శేషయ్య, పబ్బాఅనిల్,గాజుల వర్తి జక్రయ్య,పులి వెంకటసుబ్బయ్య,పులి ప్రమీల,కోంద్రు రాజారావు. తదితరులు పాల్గొన్నారు. జొన్నతాళి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను కలిసి సంఘీభావం తెలిపినవారిలో కొరిశపాడు మండలం బొడ్డువానిపాలెం జనసేనపార్టీ శ్రేణులు నేరెళ్ల సురేష్,సిద్ధంశెట్టి అనిల్ చింతం మణి ,నేరెళ్ల సతీష్ ,సిద్ధంశెట్టి పవన్,చింతం శివ,దాసరి కృష్ణ,చింతం అవినాష్, చింతం దినేష్,చింతం రామయ్య,నేరెళ్ళ మణి, కోడబత్తిన వాసు,సిద్ధంశెట్టి నాని,ఆలపాటి వెంకటేష్,నేరెళ్ల రామానాయుడు,ఇమ్మిడిశెట్టి మస్తాన్ తదితరులు ఉన్నారు.

## నాగేశ్వరరావును గెలిపించండి

**- ఇంటూరి సౌజన్య**

కందుకూరు,మేజర్‌న్యూస్: ఇంటూరి నాగేశ్వరరావు మా అందరి మనిషి. టిడిపి కార్యకర్తలకే కాదు, పేద మధ్యతరగతి ప్రజలకు ఎప్పటినుంచో అండగా ఉన్నారు. కష్టాల్లో ఉన్న ఎంతోమందిని ఆదుకోవడానికి ఆర్థిక



సహాయాలు కూడా అందించిన మంచి మనసున్న మనిషి. అలాంటి వ్యక్తి ఎన్నికల్లో నిలబడితే, వేరే ఆలోచన ఎలా చేస్తాం. తప్పకుండా ఆయనకే ఓటు వేసి గెలిపించుకుంటాం. ఒక్కొక్కరం మరి కొంతమందికి చెప్పి సైకిల్ కు మద్దతు ఇస్తాంమని పట్టణంలోని 21వ వార్డు ప్రజలు అంటున్నారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించాలంటూ ఆయన సతీమణి సౌజన్య గురువారం గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వైపు ప్రాంతంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు, వార్డు నాయకులు సౌజన్య కు తోడుగా



కార్యక్రమంలో పాల్గొని భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాకల మల్లికార్జున, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ సభ్యులు, వార్డు మహిళలు నాదెండ్ల మమత, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, సంగా పాండురంగారావు, నాదెండ్ల మధు, అద్దంకి సుబ్బారావు, పతకమూరి వరప్రసాద్, ముక్కాల మహేష్, మాచవరం ఓంకారం, నాదెండ్ల శ్రీను, రంగస్వామి, పల్లెపు వెంకటేష్, గుమ్మ శివ, స్వర్ణ తిరుమలరావు, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అనుమతి లేకపోవటంతో ఒకరాజకీయ పార్టీ మైక్‌లను ఆపివేసిన వైనం

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: ఎన్నికల నిబందనల అనుసరించి ప్రతి రాజకీయ పార్టీలు ప్రచారానికి వెళ్లేటప్పుడు 48 గంటల ముందే అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. ఎన్నికల కమిషన్ నిబందనల మేరకు చీమకుర్తి పట్టణంలో ఒక రాజకీయ పార్టీ నెహ్రూ నగర్‌లో బుదవారంప్రచారం ప్రారంబించారని, ఇంటింటికి మాత్రమే అనుమతి ఉందని, అయితే మైక్‌లకు అనుమతి లేదని, అనుమతి కోసం ఆ పార్టీ దరఖాస్తు చేసుకున్నారని, గురువారం నాటికి అనుమతి లేకపోవటంతో, మైక్‌లు పెట్టటానికి ప్రయత్నించగా, గురువారం సాయంత్రం ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు) నిబందనల ప్రకారం మైక్‌లను ఆపించటం జరిగిందని కమిషనర్ తెలియజేశారు.

## రానున్నది టీడీపీ ప్రభుత్వమే : కందుల

పొదిలి మేజర్ న్యూస్ : రానున్నది టిడిపి ప్రభుత్వమేనని ఆ దిశగా కార్యకర్తలు నాయకులు సమిష్టిగా టిడిపి గెలుపు కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్కాపురం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు గురువారం స్థానిక విశ్వనాధపురం లోని కొనకనమిట్ల , పొదిలి మండలాల టిడిపి కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సైనికుల్లాగా పని చేసి గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. శంఖారావం రిజిస్ట్రేషన్ ను పూర్తిచేయాలని సూచించారు. జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలను కలుపుకొని ప్రచారంలో పాల్గొనేనున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అయితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. మార్కాపురం జిల్లా కావాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ , మండల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి, మురబోయిన బాబురావు, పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్లు కాటూరి చినబాబు,స్వర్ణగీత,



మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, మాజీ మండల కన్వీనర్ తాత్రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, బిట్స్ కాలేజ్ అధినేత బెల్లంకొండ శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్ , గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మహిళా, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ నాయకులు మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు, మండల ఎస్సీ సెల్ నాయకులు ముక్కర కిరణ్, గన్మెన్ నజీర్,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, నిడమనూరి వెంకటేశ్వర్లు (బలరాం), ఆమదాలపల్లి యువ నాయకులు మద్దిరాల నర్సారెడ్డి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా , డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 100 బీసీ కుటుంబాలు

గిద్దలూరు, మేజర్ న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని మోడంపల్లె గ్రామంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పర్యటించారు. ఈ



సందర్భంగా గ్రామంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ సోదరులు, రజక సోదరులు మరియు రెడ్డి సోదరులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి



సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన మొరస సుబ్బారావు, దేమా రామయ్య, దేమా నాగేశ్వర రావు, మొరస గురువయ్య, బాలగురువయ్య, లక్ష్మయ్య, గుంతా రంగస్వామి, చిన్న రంగస్వామి, రాయల శేషయ్య, పొట్టిపల్లె అశోక్, అర్జున్, నర్రా వెంకటేశ్వర రెడ్డి, పుల్లారెడ్డి, మొరస నడిపి బాలగురువయ్య, గురువయ్య (ఆర్మీ) గుంతా పుల్లయ్య, నాగయ్య, దేమా ప్రసాద్, రామకృష్ణ, రామలక్ష్మయ్య, గుంతా గోపి, చిన్న రామయ్య, మొరస ప్రసాద్, మరియు స్థానిక టిడిపి నాయకులు శాగం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటికి మద్దతు పలికిన కొండమంజులూరు వడ్డెర సంఘ నాయకులు



పంగులూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొండమంజులూరు గ్రామం వడ్డెర సామాజికవర్గానికి చెందిన వల్లెపు ఏడుకొండలు, పల్లపు కోటేశ్వరరావు, పల్లపు మోహనరావు, పల్లపు సుబ్బారావు, మన్నెం రాంబాబు,తన్నీరు నాగరాజు తదితరులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘ నాయకులు మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో గొట్టిపాటిని గెలిపించడం కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతల సహదేవుడు , వెంకట్రావు, పలువురు గ్రామ నాయకులు ఉన్నారు.

## పోతుల రామారావు తో భేటీ అయిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావుతో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఒంగోలు సమీపంలోని చెరువుకొమ్ముపాలెం వద్ద గల గ్రానైట్ ఫ్యాక్టరీ ఆవరణలో రామారావును కలిసి మద్దతు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రామారావు ఎన్నికల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడంతో పాటు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈనెల 24వ తేదీన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు వస్తున్న సందర్భంగా ఆరోజు జరిగే నియోజకవర్గ పార్టీ ఆత్మీయ సమావేశానికి హాజరుకావాలని రామారావు ను నాగేశ్వరరావు ఆహ్వానించారు.








## ముత్తుముల సమక్షంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

గిద్దలూరు మేజర్ న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారి సమక్షంలో బెస్తవారిపేట మండలం, వంగపాడు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని టీడీపీలో చేరిన మూల పాండు రంగారెడ్డి, షేక్ ఖాసింసాహెబ్, పేరాం కాశిరెడ్డి, షేక్ మౌళ, షేక్ నాగూర్, కొండయ్య, రమణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నారాయణ రెడ్డి, కామిరెడ్డి, వెంకట నరసయ్య, షేక్ చిన్న ఖాసిం సాహెబ్, నరసింహారావు, బాల రంగారెడ్డి, సాయి రెడ్డి, పెద్ద రంగారెడ్డి, షేక్ మంజిలి, షేక్ అబిల్, షేక్ మాలి, పెత్రు, కోటేశ్వరరెడ్డి, రమణారెడ్డి, షేక్ షేక్ మహమ్మద్ల రమేష్, షేక్ యర్ర వలి, షేక్ ఖాసిం బాష, మిలిటరీ కొండయ్య, మరియు మండల టీడీపీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, గుంటక నరసింహా యాదవ్, పూనూరు భూపాల్ రెడ్డి, చేగిరెడ్డి పోతిరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**ముత్తుముల సమక్షంలో**

**20 కుటుంబాలు టిడిపిలో చేరిక**

ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారి సమక్షంలో బెస్తవారిపేట మండలం, చెరుకుపల్లె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన వెంకట సుబ్బయ్య, కిరణ్, క్రిష్ణరావు, అశోక్ బాబు, వార్డు మెంబరు వెంకటయ్య రంగయ్య, ఇరుమళ్ళ ఆంజనేయులు, చిన్న రాయుడు, పిచ్చయ్య, ఆదాం, కె.కొండయ్య, సుమన్, రాయుడు, నారాయణ, ప్రసాద్, రమణయ్య, లక్ష్మయ్య, పెద్ద గురువయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు మరియు మండల టీడీపీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, గుంటక నరసింహా యాదవ్, పూనూరు భూపాల్‌రెడ్డి, కాశయ్య, డా. శ్రీనివాస్, పుట్టా కోటేశ్వరరావు, మహేష్, పాల శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి, పూజల శ్రీను, టీడీపీ నాయకులు పాల్గొ న్నారు.

## దామచర్ల సత్య సమక్షంలో టిడిపిలోకి 25 కుటుంబాలు




టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే తామంతా నడుస్తామని కారుమంచి గ్రామానికి చెందిన యువకులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య చేపట్టిన మన గ్రామానికి మన సత్యన్న కార్యక్రమంలో గ్రామానికి చెందిన 25 కుటుంబాలు వారు వైసిపి నుండీ తెలుగు దేశం పార్టీలో చేరగా సత్య వారికి పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అందరికీ సమాన గౌరవం ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్త ఎమ్మెల్యే స్వామిని మూడవసారి ఎమ్మెల్యేగా గెలి పించాలని, అలానే చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాను అండగా నిలు స్తానని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వి.జయకుమార్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటే శ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు అభిషేక్, కారుమంచి టిడిపి నాయకులు ఈదర ప్రభాకర్‌తో పాటు పలు గ్రామాల తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరు వైసీపీకి భారీషాక్

### గిద్దలూరు టీడీపీలోకి క్యూలు కట్టిన వైసీపీ ముఖ్య నాయకులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు వైసీపీకి గుడ్‌బై చెపుతూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు నగర పంచాయతీ వైసీపీ కౌన్సిలర్లు లోక్కు రమేష్, గడ్డం భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దమ్మాల జనార్ధన్, వెల్లుపల్లె ఎంపీటీసీ సభ్యుడు గర్రె శ్రీనాథ్‌లు వారి అనుచరులతో సహా వైసిపిని తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో స్థానికంగా నివాసం ఉండే అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## స్వతంత్ర్య అభ్యర్థులకు రక్షణ కల్పించాలి

### ఏపి ఎన్నికల కమిషన్‌కు రాయపాటి జగధీష్ వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో పోటీ చేసే స్వతంత్ర్య అభ్యర్థులకు రక్షణ కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ కమిషన్ ముఖేష్ కుమార్ మీనాకి విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయ పాటి జగధీష్ విన్నమించుకున్నారు. గురువారం వెలగపూడి సచివా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిని అంద జేశారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా జరగాలని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వాళ్ళకి రక్షణ కల్పించాలని, గతంలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పోటీ చేసినప్పుడు కావాలని నామి నేషన్లు తిరస్కరించారని, ఈసారి ఎలక్షన్లో స్వతంత్రం అభ్యర్థిగా పోటీ చేసే వాళ్ళకి స్క్రూటీలో నామినేషన్లకి పోకుండా ప్రత్యేకమైన చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతిపరుడు పోటీ చేసే హక్కు ఉందని, ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్ తిరస్క రించకూడదని, నామి నేషన్ ప్రక్రియలు దగ్గర లాయర్లను పెట్టి ప్రతి ఒక్కరు పోటీ చేసే విధంగా సహకరించాలని, డబ్బు మద్యం ఓటుకు నోటుకు పంచుతున్న వాళ్ల మీద చర్యలు తీసుకోవాలని, పరలో భాలకు గురిచేసి రాజకీయ పార్టీల మీద చర్యలు తీసుకోవాలని స్వచ్ఛందంగా ప్రతి పౌరులందరూ ఓటు హక్కు వినియోగించే విధంగా చూడాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ సానుకూలంగా స్పందించారు. కలిసివారిలో జగధీష్‌తో పాటు తాళ్లూరి గణేష్, అరుణ్, శ్రీకృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించండి

### ఒంగోలులో ఎక్కడ చూసినా చెత్త దిబ్బలే

### చెత్త పన్ను వసూళ్ళల్లో ఉన్న శ్రద్ద పరిశుభ్రతలో ఏది...?

### నాడు స్వచ్ఛ భారత్‌లో ఒంగోలుకు అవార్డు, నేడు నగరం దుర్భర పరిస్థితి

### ప్రజలు ఆలోచించండి, చంద్రన్న పాలనకు పట్టం కట్టండి

### 33వ డివిజన్‌లో పర్యటించిన దామచర్ల జనార్ధన్




ఒంగోలు, మేజర్‌న్యూస్: చెత్త ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని టిడిపి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలోని 33వ డివిజన్ పరిధిలోని మంగమూరు రోడ్డులో పార్టీ కార్యాలయం నందు డివిజన్ కమిటీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం డివిజన్ పర్యటించారు. రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తకుప్పలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

చెత్త మీద పన్నులు వసూళ్ళు చేసే ప్రభుత్వానికి చెత్త తొలగించడంలో విఫలం చెందారన్నారు. నగరంలో ఎక్కడ చూసినా చెత్తా, చెదారం దర్శనమిస్తుందన్నారు. చెత్త ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి, చిత్తు చిత్తుగా ప్రజల చేతుల్లో ఓటమి తప్పదని దామచర్ల హెచ్చరించారు. ప్రజలు కూడా ఆలోచన చేయాలి, సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రన్న పాలనకు పట్టం కట్టాలని ఓటర్లకు దామచర్ల పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వ హాయంలో ఒంగోలు నగర పాలక సంస్థను ఎంతో సుందరంగా తీర్చిదిద్దామన్నారు. 2014 టు 2019 సంవత్సర పాలనలో స్వచ్ఛ భారత్‌లో ఒంగోలు అవార్డు తీసుకున్నాము. పరిశుభ్రతకు మారుపేరుగా ఒంగోలు పేరును నిలిచాము. ఈ కార్యక్రమంలో నల్లూరి గోపి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇగోలు వీడండి

- కలిసి పని చేయండి
- అత్యధిక మెజార్టీ లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలి
- 10వ డివిజన్ ముఖ్య నేతలకు దామచర్ల దిశా నిర్ధేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇగోలు వీడండి, కలిసి పని చేయండి, గెలుపే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలని టిడిపి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ 10వ డివిజన్ ముఖ్య నేతలకు దిశా నిర్ధేశం చేశారు. గురువారం డివిజన్ పరిధిలోని కమిటీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారితో మాట్లాడారు. రానున్న 50 రోజులు మనకెంతో కీలకం, ప్రతీ ఒక్కరూ కసిగా పని చేయాలని సూచించారు. ఇగోలకు పోకుండా, సమన్వయంతో ముందుకు సాగాలి. బూత్ స్థాయిలో ఇన్‌చార్జ్‌లు, డివిజన్ కమిటీ సభ్యులు అందరూ కలిసి కట్టుగా పని చేస్తూ అత్యధిక మెజార్టీ వచ్చేలా చూడాలన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా ముందుకు పోతే ఇబ్బం దులు పడతామని దామచర్ల వారికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కఫిల్ బాష, కొఠారి నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం

**-వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి**



బల్లికురవ, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే బిసిలకు న్యాయం జరిగిందని అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు.బల్లికురవ మండలం లోని నక్కబొక్కలపాడు గ్రామస్తులు పానెం చిన్న హనిమి రెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.బిసి నాయకులు, కార్యకర్తలు కలిసి వారి సమస్యల వివరించారు.సమస్యలు తెలుసుకొని పరిస్కరిస్తా అని చిన్న హనిమిరెడ్డి మాట ఇవ్వటం జరిగింది.అలాగే బల్లికురవ మండలం లోని కూకట్లపల్లి గ్రామంలో ఆరోగ్య సమస్యలు గురించి చిన్న హనిమిరెడ్డి దగ్గర కి శంకర్ అన్న తీసుకుని వెళ్ళారు.శంకర్ అన్న లాంటి లీడర్ ని కన్వీనర్ ని చేసినందుకు బల్లికురవ మండలం లోని నాయకులు,కార్యకర్తలు,ముఖ్యం గా యువత చిన్న హనిమిరెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతియుతంగా మెలగాలి: సీఐ



పొదిలి రూరల్, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అందరూ శాంతియుతంగా మెలగాలని ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడుద్దని సీఐ మల్లికార్జునరావు గురువారం సూచించారు. పొదిలి పంచాయతీలోని మాదాలవారిపాలెం, నందిపాలెం సందర్శించి ప్రజలకు వివిధ సూచనలు చేశారు. ఇరు పార్టీల వారితో మాట్లాడి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎవ రు కూడా అల్లర్లకు పాల్పడదని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఆయన వెంట ఎస్ఐ కోటయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొట్టిపాటికి సంఘీభావం తెలిపిన బొడ్డువానిపాలెం వైకాపా నేతలు



అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలం బొడ్డువాని పాలెం గ్రామ సర్పంచ్ తో పాటు పలువురు వైసిపి నేతలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు సంఘీ భావం తెలిపారు. జొన్న తాళి క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం కలిశారు. గ్రామ సర్పంచ్ నేరెళ్ల తో పాటు పలువురు వైకాపా నేతలు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారందరికీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రంలో ఒక అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని దోచుకోవటం దాచుకోవడమే లక్ష్యంగా వైసిపి పాలన సాగిందన్నారు. రాష్ట్రంలోని ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ ఇలా అన్నింటిలో దోపిడీకి పాల్పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే కాకుండా అక్రమంగా సంపాదించిన సొమ్ముతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శెట్టి నాగేశ్వర రావు, మాజీ సర్పంచ్ ఆరుమల్ల సంతోషం, వార్డు సభ్యులు బ్రహ్మయ్య, రజిత, సుభాషిని, మానికొండ స్రవంతి, శేషయ్య, అనిల్, జకరయ్య, వెంకటసుబ్బయ్య, ప్రమీల, రాజారావు తదితరులున్నారు.అదే గ్రామానికి చెందిన జనసేన నాయకులు జొన్నతాళి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ని కలిసి సంఘీ భావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో బొడ్డు వాని పాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ శ్రేణులు నేరెళ్ల సురేష్, సిద్ధం శెట్టి అనిల్, చింతం మనీ, నేరేళ్ల సతీష్, పవన్, శివ, కృష్ణ, అవినాష్, దినేష్, రామయ్య, వాసు, నాని, వెంకటేష్, రామానాయుడు, మస్తాన్ ఉన్నారు.

# జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడుదాం: ఎమ్మెల్యే గొట్టిపాటి



పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడి, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండ లంలోని ముప్పవరం పార్టీ కార్యాల యంనందు గురువారం కొరిశపాడు మండ లంలోని కుర్రవానిపాలెం ,కొరిశపాడు, రావినూతల,రాచపూడి,దైవాలరావూరు బొల్లవరప్పాడు,ప్రాసంగులపాడు,పమిడిపాడు గ్రామాల శ్రేణులతో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారం లభించాలంటే బాబు పాలన మళ్లీ రావాలి. ఈ క్రమంలోనే 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఓటరు జాబితా పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రాబోయే ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని సూచించారు. వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని ఏ రకంగా సర్వనాసనం చేశారో, ఉచిత పథకాల పేరుతో 10 ఇస్తూ ప్రజల దగ్గర నుండి 100 రూపాయలు ఏవిధంగా లాక్కుంటున్నారో అన్న విషయాన్ని వివరంగా ప్రజలకు తెలియజేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. జగన్ ప్రభుత్వ పాలనలో ఎలాంటి పరిశ్రమలు రాష్ట్రానికి రాకపోగా ఉన్న పరిశ్రమలను వెనక్కి వెళ్లేలా చేసిన ఘనత జగన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రజలందరూ ఆలోచించాలని, రాష్ట్రం బాగుపడాలన్నా, చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా, రైతాంగం తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలన్నా, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నా, అన్ని వర్గాల వృత్తుల వారికి న్యాయం జరగాలన్నా చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు,రానున్న ఎన్నికలలో ప్రజలందరూ టీడీపీ-జనసేన-బీజేపి కూటమిని గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బల్లికురవ మండల కేంద్రంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్న తెదేపా సానుభూతి పరుడు వృద్ధుడి పై తనిఖీ పేరుతో స్థానిక పోలీసు అధికారి చేయి చేసుకోవడం తన అహంకార ధోరణికి నిదర్శనమన్నారు, వ్యక్తిగత అజెండాతో ఇలాంటి చర్యలకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు,సదరు పోలీసు అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,జగన్ రెడ్డి భజన చేస్తున్న అధికారులు ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని,టెయింటెడ్ అధికారులు ఎక్కడికి వెళ్ళినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సారథులు,బూత్ ఇంచార్జ్ లు, పేజీ నేస్తం సభ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నాగేశ్వరరావు సమక్షంలో భారీఎత్తున చేరికలు



ఉలవపాడు,మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలోని భట్టి సోమయ్య పాలెం గ్రామంలో వైసీపీకి టాటా చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు.కందుకూరు నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి. నాగేశ్వరరావు సమక్షంలో గురువారం పసుపు కండవాలు కప్పుకున్నారు.పంచాయితీ 10వ వార్డు సభ్యుడు కాటం.శ్రీను,బాబురావు,పోలయ్య, పార్వతయ్య,కళ్యాణ్, ఆంజనేయులు,బ్రహ్మంగారి శివ, చిన్నంగారి పార్థన్ రావు,ప్రళయకావేరి గోపాల్, పార్వతయ్య, యానాది, చిన్న పోలయ్య,కుమారి రాము,వాయిల.గణేష్,శ్రీను,రమేష్ పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు వారందరికీ ఆత్మీయ స్వాగతం పలుకుతూ రాబోయే టిడిపి ప్రభుత్వంలో భట్టి సోమయ పాలెం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని, గ్రామస్తులకు అన్నివేళలా అండగా ఉండి కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల. సుబ్బారావు,కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా. ప్రసాద్,శ్రీనివాసులు, నాయ కులు కాటం. శ్రీను,మెట్ట శ్రీనివాసరెడ్డి, బాలమురళి, జయ రాం,కోటయ్య, జాలమ్మ,శ్రీధర్, పోలిశెట్టి,కత్తి. వెం కటే శ్వర్లు, శ్రీను, రామారావు,పున్నేపల్లి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దర్శి, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి చెందిన సంఘటన దర్శి మండలం లో గురువారం చోటు చేసుకుంది. చలివేంద్ర గ్రామం వద్ద ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం డికొట్టింది. ఈ ఘటన లో చీర్ల కృష్ణ చైతన్య (32) అక్కడిక్కడే ఘటనా స్థలంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం దర్శి మండలం లంకోజనపల్లి గ్రామానికి చెందిన చీర్ల కృష్ణ చైతన్య వెంకటాచలం పల్లి గ్రామం వైపు నుండి తన ద్విచక్ర వాహనంపై దర్శి వైపు వస్తుండగా చలివేంద్ర గ్రామం వద్ద మూలమలుపు లో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. మృతుడు పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నాడని తెలిపారు.

## పాముల మునెయ్య హత్య కేసులో ముద్దాయిల అరెస్టు

**- గిద్దలూరు సీఐ వైవి సోమయ్య**

గిద్దలూరు,మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం గడికోట గ్రామపంచాయతీలోని పరమేశ్వర నగర్ గ్రామానికి చెందిన పాముల మునెయ్యను హత్య చేసిన అదే పరమేశ్వర నగర్ గ్రామానికి చెందిన గుండాల చిన్న అల్లూరయ్య, కొమ్మి రంగనాయకులు, గుండాల ఈశ్వరయ్య, గుండాల ప్రేమ్ కుమార్ అనే నలుగురు హంతకులను గిద్దలూరు సిఐ వైవి సోమయ్య గడికోట ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలి: దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: నవరత్నాలతో నిరుపేద ,మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కనిగిరి వైసీపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు .మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులోని మహాలక్ష్మమ్మ చెట్టు బజారులో గురువారం వైసీపి శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సంధర్భంగా మాట్లాడుతూ కుల మత బేధం లేకుండా పార్టీలకు అతీతంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మరో మారు దీవించాలని కోరారు .రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి వైఎస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి తనతోపాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,వైస్ చైర్మన్ పులి శాంతి,మాణిక్యరావు,పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి,జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి,ఎంపీపీ దంతులూరి ప్రకాశం,కౌన్సిలర్లు దేవకి సత్యవతి,దేవకి రాజీవ్ ,దేవరాజ్,పసుపులేటి దీప,శ్రీరామ్ సతీష్,కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు ,జి అబ్రహం లింకన్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా రెడ్డి ,రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు డాక్టర్ పి మురళీ కృష్ణ ,రాష్ట్ర మహిళా కార్యదర్శి తమ్మనేని సుజాత ,వైసీపి నాయకులు షేక్ కాసింసా,రామనబోయిన శ్రీనివాసులు,పెన్నా ఏడుకొండలు, దాసరి మురళి,షఫి ఆజాద్ ,షేక్ కాజా,డాక్టర్ నాయబ్ రసూల్,చెంచులు,బాదం సత్యం,గుంట్ల కొండయ్య, బొట్టు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అడవులను కాపాడితే అవనిని కాపాడినట్లే



కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణం బాగుండాలంటే గాలి, నీరు సంవృద్ధిగా ఉంటేనే చెట్లు బాగుంటాయని పి.సి పల్లి మండల విద్యాధికారి,కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజవి అన్నారు. గురువారం అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా సమగ్ర శిక్ష,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు అడవులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిపై కనీసం 33శాతం అటవీ ప్రాంతం ఉంటేనే మనమే కాక భూమిపై ఉన్న జీవరాశులు సరిగ్గా జీవించగలుగుతాయన్నారు. అడవులలో ఉన్న చెట్లను నరకడం వలన అటవీశాతం తగ్గుతుందని అందుకే వర్షాలు తక్కువ, ఎండలు ఎక్కువగా ఉంటాయని వేసవిలో 47-48డిగ్రీల వరకు వేడిమి ఉంటుందని అన్నారు. అడవులను కాపాడుకో వడం ద్వారా వన్యప్రాణులు వివిధ రకాల పక్షు జాతులుంటాయని అప్పుడు మాత్రమే పర్యావరణ సమతుల్యత ఏర్పడి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని అన్నారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మండ్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అడవులు, పర్యావరణం,వాతావరణ మార్పులపై వివిధ కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంపునకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు.పర్యావరణ రక్షణకు విద్యార్థుల్లో అవగాహన పెరగటం చాలా అవసరం అని, తద్వారా వారు మిగతా సమాజానికి సంధానకర్తల్లా పనిచేస్తారని అన్నారు.ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో లేదా ఇంటివద్ద కానీ విధిగా ఒక మొక్కను నాటి అందరికి స్ఫూర్తిదా యకంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు నియోజకవర్గ ఐ టీడీపీ అధికార ప్రతినిధిగా డా.లంకా ప్రసన్న కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలు నియోజకవర్గ ఐటీడీపి అధికార ప్రతినిధిగా నగరానికిచెందిన 28 వ డివిజన్ నాయకులు డా. లంకా ప్రసన్న కుమార్ నియమితులయ్యారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు నియోజకవర్గ కమిటీకి గుర్తింపు కార్డులు జారీ చేసారు.



ఈ సందర్బంగా దామచర్ల మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు పనిచేయాలన్నారు. అందరూ సమిష్టిగా నిచ్చేస్తే విజయం తథ్యమని తెలిపారు. ఎన్నికలయంతవరకు అందరు కష్టించి పనిచేయాలని, పార్టీ కార్యకర్తలు, నాయకులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మన్నెపల్లి హరికృష్ణ, కార్యదర్శి గోపు వీరాంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా 28 వ డివిజన్ అధ్యక్షులు కత్తుల శివశంకర రావు, బూత్ ఇంచార్జీలు మారుతి వినయ్, సుజాత, విష్ణు వర్ధన్ రావు, నాగలింగేశ్వరరావు తదితరులు ప్రసన్నకుమార్ కు అభినందనలు తెలిపారు.

## 26 మద్యం సీసాలు స్వాధీనం-వ్యక్తి అరెస్ట్

పొదిలి,మేజర్‌న్యూస్ ః పొదిలి సమీపంలోని నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కంట శ్రీనివాసరావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై కోటయ్య తెలిపారు. సమాచారం రావటంతో తమ సిబ్బందితో దాడి చేసి 26 మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవటంతో పాటు, వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై కోటయ్య తెలిపారు.




## ఫోస్టర్లును తొలగించేలా కమిషనర్ చర్యలు

పొదిలి,మేజర్‌న్యూస్ : రాజకీయ పార్టీలకు సంబందించిన ఫోస్టర్లును తొలగించేలా చర్యలు తీసుకుం టున్నట్లు కమిషనర్ చంద్రశేఖర రెడ్డి చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ ప్రకటలు, ఫోస్టర్లు ఉండరాదని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ నియమ నిబందనలు తప్పని సరిగా పాటించాలని చెప్పారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నన్ని రోజులు ఫోస్టర్లు కనిపించకూడదన్నారు.



## కొత్తపాలేంలో వైద్య సేవలు

తాళ్లు రు, మేజర్ న్యూస్ : మండలము లోని కొత్తపాలెం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిం చారు . గ్రామ ప్రజలు నీళ్ళ విరోచనాలు తో అనా రోగ్యం రావడంతో తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కొన్ని కేసులు గుర్తిం చారు .ఇంటింటికి సర్వేలో ఎక్కువ నీళ్ల విరోచనాలు కలిగి ఉన్న వారికి ఇంటి వద్ద ఐవి ద్రవాలు,ఇంజెక్షన్లు యాంటీ బయాటిక్స్ఇచ్చారు . తాళ్లూరు డా. రాజేష్ యాదవ్ , ఆరోగ్య పర్యవేక్షకులు ఎపి.రవికుమార్,, చంద్ర, కార్తీక్ ఏఎన్ ఎం పద్మ ఆశ అంజలి కొండలి భారతి సుసన్నా మరియమ్మ పాల్గొనారు.



## పేరం వారి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా తనయుడు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్ వి కె పి కాలేజీ రోడ్డులోని వి ఎన్ ఆర్ ప్రెస్టజ్ లో నూతనంగా నిర్మించిన పేరం వారి నూతన గృహప్రవేశ మహెూత్సవ వేడుకల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు తనయుడు అన్నా క్రిష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్బంగా పేరం పవన్ కుమార్, రాధికా గార్లను క్రిష్ణ చైతన్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు కృష్ణ చైతన్యని ఘనంగా సన్మానించారు.



## టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన

సీఎస్‌పురం, మేజర్ న్యూస్ : మండలకేంద్రమైన సీఎస్ పురం పట్టణంలో టీడీపీ అధిష్ఠానం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.కనిగిరి టిడిపి అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అదేశాలమేరకు గురువారం సిఎస్ పురం సందుగడ్డ ప్రాంతంలో మహిళలకు సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించి అనంతరం మాట్లాడుతూ రాష్టంలో ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వివరించి రాష్టంలో రాష్ట్రప్రజల సంక్షేమానికి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించినట్లు మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి అధికారం చేపట్టిన వెంటనే అమలుచేస్తారని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడిప్రభుత్వం ఆవశ్యకతను వివరించి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించి ప్రజలు రామరాజ్య స్థాపనకు చంద్రబాబునాయుడు నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి



ప్రభుత్వం అధికారం చేపట్టడానికి ప్రతిఒక్కరూ మద్దతిచ్చి అండగా నిలబడి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డిని భారీమెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈకార్యక్రమంలో రేనాటి వెంకటేశ్వర్లు,వెంకటరత్నం, పలువురు టిడిపి అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థి దద్దాలను కలిసిన మండలనాయకులు




సీఎస్‌పురం, మేజర్ న్యూస్ : కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ను సిఎస్ పురం మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కలిశారు. గురువారం కనిగిరి వైసిపి కార్యాలయంలో దద్దాలను జడ్పిటిసి మేకల శ్రీనివాసులుయాదవ్,వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్), పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి తదితరులు పలువురు మండల నాయకులు కలిసి మండలంలో పార్టీపరిస్థితి అదేవిధంగా చేపట్టవలసిన ప్రచార కార్యక్రమం తదితర విషయాలపై చర్చించారు. ఈసందర్భంగా దద్దాల మాట్లాడుతూ మండలంలో గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను భారీమెజారిటీతో గెలిపించే విధంగా కృషిచేయాలని అదేవిధంగా ప్రజాప్రతినిధులు నాయకులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి తిరిగి మరలా వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టేవిధంగా నాయకులందరూ ఐకమత్యంతో కృషిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో దద్దాలను కలిసినవారిలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పలువురు ఉన్నారు.

## కోటపాటి లోకేష్‌కు అభినందనలు

**- టిడిపి సోషల్ మీడియా యాప్ లో రాష్ట్ర 29వ ర్యాంకు**

**- నియోజకవర్గంలో నాలుగవ ర్యాంకు**

**- కోటపాటి నరసింహారావు కుమారుడు లోకేష్ ను అందించిన టిడిపి నేతలు**

పామూరు, మేజర్‌న్యూస్ : వైసీపీ అధికార పార్టీ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎండగడుతూ సోషల్ మీడియా యాప్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన కోటపాటి లోకేష్ ను టిడిపి నేతలు అభినందించారు. మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కోటపాటి నరసింహారావు తనయుడు కోటపాటి లోకేష్ మన టిడిపి సోషల్ మీడియా యాప్ లో రాష్ట్రస్థాయిలో 29వ ర్యాంకు, నియోజకవర్గ స్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించారు. మన టిడిపి యాప్ లో 505430 పాయింట్లు చేరారు. సోషల్ మీడియా ప్రచారం మాధ్యమాలలో ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు వెళ్లడం పట్ల టిడిపి నేతలు లోకేష్ ను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.





## టీడీపీ నాయకుడు మునయ్య అంతక్రియల్లో పాల్గొన్న ముత్తుముల

గిద్దలూరు, మేజర్ న్యూస్: గిద్దలూరు మండలం, సంజీవరాయుని పేట పంచాయతీలోని పరమేశ్వర్ నగర్ లో ఈ నెల 18వ తేదీన స్థానిక వైసీపీ నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన టీడీపీ నాయకుడు పాముల మునయ్య హైదరాబాద్ వైద్యాశాలలో మృతి చెందాడు. గత రాత్రి భౌతికకాయం వారి నివాసానికి చేరుకోగా, గురువారం ఉదయం టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మునయ్య భౌతికకాయానికి టీడీపీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. కన్నీటి పర్యంతం అయిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజారాపు అచ్చెన్నాయుడు ఫోన్ ద్వారా పరామర్శించి



తెలుగుదేశం పార్టీ కుటుం బానికి అన్నీ విధాలుగా అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. ఈ సందర్బంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ మునెయ్యను హత్య చేసిన వైసీపీ నాయకులను, వారి వెనుక ఉండి నడిపించిన సూత్రదారులను కఠినంగా శిక్షించాలని, ప్రశాంతంగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గంలో హత్యా రాజకీయాలకు తెరలేపిన వారిని నియోజకవర్గ ప్రజలు ఉపేక్షించరని, ఇలాంటి చర్యలకు పాల్పడింది ఎంతటి వారు అయిన పోలీసుశాఖా వారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులను శిక్షించే వరకు తెలుగుదేశం పోరాటం చేస్తుందన్నారు. మునయ్య సతీమణికి అశోక్ రెడ్డి రూ. 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి, అనంతరం మునయ్య అంతక్రియల్లో పాల్గొని పాడే మోసి కార్యక్రమం చివరి వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వండలాది మంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఐకమత్యంగా కలిసి పార్టీనీ గెలిపించాలి



బల్లికురవ, మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ గెలుపు కోసం గ్రామంలో ప్రతి ఒక్కరు ను కలుపుకుని పోవాలని అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు.గురువారం చిలకలూరిపేట గొట్టిపాటి రవికుమార్ నివాసంలో బల్లికురవ మండలం ఎస్ ఎల్ గుడిపాడు సుజాతనగర్ కాలనీ నుండి శ్రీరామ్,చిన్న సురభి రామారావు,మేదర రాజేష్,రాచపూడి కిషోర్ మాసపోగు దేవ సహాయం కుమార్ కలిసి గొట్టిపాటి రవికుమార్ కి సంఘీభావం తెలిపారు.

# మీ విజయంలో భాగస్వాములం అవుతాం

## –కరణం వెంకటేష్‌ను కల్సిన జాగృతి రెడ్డి సంక్షేమ సభ్యు సభ్యులు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మీ విజయంలో మేము కూడా భాగస్వాములం అవుతామని నియోజకవర్గ జాగృతి రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు అన్నారు. స్థానిక రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో



గురువారం జాగృతి రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు శాసన సభ్యుడు కరణం బలరాంను మరియు ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా జాగృతి రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు కరణం వెంకటేష్‌బాబుకు గజ మాల వేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కల పోలిరెడ్డి, రొండా భరత్‌రెడ్డి, దోకి బ్రహ్మానందరెడ్డి, అప్పల శ్రీనివాసరెడ్డి, పాకనాటి సుధాకర్‌రెడ్డి, వాలి ఆది నారాయణరెడ్డి, ఆట్ల చంద్రశేఖర్‌రెడ్డి, కోమట్ల శ్రీనివాసరెడ్డి, అక్కల నాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామశేఖర్‌రెడ్డి, జనార్దనరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పెల్లర్ల వెంకటేశ్వరరెడ్డి, దోతిపోయిన వెంకటేశ్వరరెడ్డి తదితరులున్నారు.

# వికలాంగులకు, వృద్దులకు ఇంటి వద్దనే ఓటు వినియోగం

పొదిలి,మేజర్‌న్యూస్ ః వృద్దులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమిషన్ కల్పించినట్లు తహసిల్దార్ మహమద్ జియా తెలిపారు.



ఓటు హక్కు వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. 40 శాతం అంగవైకల్యం ఉన్న వికలాంగులు, 80 సంవత్సరాలు దాటిన వృద్దులు ఇంటి వద్దనే ఓటు హక్కు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఎల్.చంద్రశేఖరరెడ్డి, సిడిపిఓ సుధామారుతి, విఆర్ఓ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పాలేటిని కలిసిన నాయకులు

చీరాల, మేజర్‌న్యూస్: మాజి మంత్రి డాక్టర్ పాలేటి రామారావును టిడిపి మరియు జనసేనతో పాటు బీజేపీ నాయకులు కలిశారు. స్థానిక పాలేటి వారి క్యాంపు కార్యాలయంలో గురువారం 24వ వార్డు టిడిపి సీనియర్‌నాయకులు, యువ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పాలేటి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించు



కుందామని పిలుపునిచ్చారు. ముందుగా మూడు పార్టీల నాయకులు డాక్టర్ పాలేటి రామారావును సత్కరించారు. ఈ కార్య క్రమంలో జి గోవింద్, జి వెంకన్న, అక్కాయిపాలెం పంచాయితీ సిద్దార్‌కాలనీకి చెందిన సీనియర్ బీజేపీనాయకులు మేడికొండ భరణీరావు, మేడికొండ రవి శేఖర్ తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పేదల అన్నదానానికి బియ్యం అందజేత

చీరాల, మేజర్ న్యూస్: పెండ్లి రోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిమిత్తం బియ్యం అందజేయడం అభినందనీయమని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చేబ్రోలు బాబాజీరావును ప్రసశించారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ క్రీఢాప్రాంగణం లో గురువారం చేబ్రోలు బాబాజీరావు వాకర్స్ అసోసియేషన్




సభ్యులు చేతుల మీదుగా పాపరాజుతోటలోని రామస్థంభంకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పెండ్లి రోజు సందర్భంగా చేబ్రోలు బాబాజీరావు పేదల ఆకలిని తీర్చడం పలువురికి ఆచరణీయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, పూర్ణచంద్రరావు, తులాబంధు సురేష్, మేదూరి శేషసాయి, చింతా రమేష్, శివాంజ నేయప్రసాద్, కుమార స్వామి, రామదాసు, రమేష్ పాల్గొన్నారు.

# మా నాన్నను గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తారు

## మాజీ ఎమ్మెల్యే కందుల తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి





పొదిలి, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ ప్రజలు తన తండ్రి కందుల నారాయణరెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి అన్నారు. గురువారం 7,8వ వార్డులో ఆయన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. తొలుత కందుల విగ్నేష్ రెడ్డికి పలువురు టిడిపి నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ , మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్ , గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మహిళా, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ నాయకులు మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, మైనారిటీ సెల్ నాయకులు షేక్ మౌలాలి, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా , డి మురళి తదితరులు పాల్గొన్నారు.





# పలువురు టీడీపీలో చేరిక

## ఆహ్వానించిన సంతనూతలపాడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి. ఎన్. విజయ్ కుమార్



సంతనూతలపాడు , మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం బుదవాడ పంచాయతీ పరిధిలోని మర్రిచేట్లపాలెంలో టీడీపీ పార్టీ ఆఫీస్ ప్రారంభించి ఎల్లయ్య నగర్, బుదవాడ గ్రామాలలో 2024 మే 13వ తేది ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ విజయ్ కుమార్ ని ఆశీర్వాదించాలని కోరుతూ ఇద్దరు వైసీపీ వాలంటీర్లు జంద్రాజుపల్లి విజయ్,బత్తుల రవి మరియు 10 కుటుంబాలు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి బి. ఎన్. విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీ లోకి చేరినారు. ఈ కార్య క్రమంలోరాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు , మండల టీడీపీ జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు ,పల్లపు శివ , గ్రామ పార్టీ అధ్యక్షులు లగడపాటి శ్రీనివాసరావు , మేధారమెట్ల వెంకటేశ్వర్లు మేధారమెట్ల కోటేశ్వరరావు, యడ్లపలి రాంబ్రహ్మం , పుట్టా బ్రహ్మయ్య , ఉన్నం సుబ్బారావు ,జంద్రాజుపల్లి పురుషోత్తం బత్తుల నరసింహారావు , భవాని ప్రసాద్ , జగదీష్ , రెబ్బ వాసు , తిరపతినయుడు , జాస్తి శ్రీను లగడపాటి రామారావు , బండారు రమణయ్య , బాలరాజు ,లగడపాటి అదిబాబు తదితరులు ఉన్నారు.

# కోలలపూడిలో స్టేట్ బ్యాంక్ వినియోగదారుల సేవ కేంద్రం ప్రారంభం

మార్టూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలో ని కోలలపూడిలో గురువారం వలపర్ల స్టేటుబ్యాంక్ పరిధిలోని వినియోగదారుల సేవాకేంద్రాన్ని బ్యాంక్ మేనేజర్ డి. నరేష్ కుమార్ ప్రారం భించారు. ఈ



కేంద్రం ద్వారా రోజుకు 30 వేల రూపాయలు వినియోగదారులు అంది పుచ్చుకోవచ్చు అన్నారు. బ్యాంక్ అకౌంట్ కూడా ఇక్కడ నుండే పొందవచ్చు అన్నారు. స్టేట్ బ్యాంక్ ఇచ్చే అన్ని సేవలు ఇక్కడ నుండే పొందవచ్చు అన్నారు. గ్రామాల్లో ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా ఈ సేవలు వినియోగించుకోవచ్చుఅన్నారు.వ్యాపార లావాదేవీలు ర గుతు లక్ష్మీ తిరుపతమ్మ ద్వారా సేవలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మళ్ళీ వైసీపీ గూటికి కొంగలవీడు సర్పంచ్

గిద్దలూరు, మేజర్ న్యూస్ : గిద్దలూరు మండలంలోని కొంగలవీడు



గ్రామపంచాయతీ సర్పంచ్ పందనబోయిన లక్ష్మీ ప్రసన్న,భర్త పందనబోయిన భూపాల్ యాదవ్ ఇద్దరు వైసిపిని వీడి టిడిపిలో చేరి దాదాపు రెండు నెలలు కాకముందే టిడిపిని వీడి మార్కాపురం శాసనసభ్యులు మరియు గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కె పి నాగార్జున రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.

## టిడిపిని వీడి అన్నా రాంబాబు సమక్షంలో వైసీపీలోకి చేరిన పలువురు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్ : మార్కాపురం మండలం రాయ వరం రైల్వే స్టేషన్ సమీపంలోని టిడిపికి చెందిన 25 కుటుంబాల వారు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో గురువారం వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు గృహంలో పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమం అందించడంలో వైసీపీ ప్రభుత్వం ముందుందన్నారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మిని మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలపై అద్దంకి పట్టణంలోని నాలుగవ వార్డులో వార్డ్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం



చేపట్టారు. గురువారం సాయంత్రం వార్డులోని అభ్యుదయ నగర్ లో ఇంటింటికి పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందని, పేద మధ్యతరగతి ప్రజలందరూ ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రంలో అన్ని విధాల అభివృద్ధి జరగాలన్న రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం విజయం సాధించాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. పథకాల యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మాగులూరి గోపాలకృష్ణ, ధూళిపాళ్ళ వెంకటరత్నం, మల్లాది కిషోర్, తదితరులు ఉన్నారు.

## బుర్రాను కలిసిన ఉలవపాడు వాసులు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్‌ను ఉలవపాడు మండలానికి చెందిన పలువురు కలిశారు. ఈ సందర్భంగా వారితో మధుసూదన్‌యాదవ్ రాబోయే ఎన్నికల్లో వైకాపా గెలుపుకోసం కృషిచేయాలని కోరారు.

## ఇష్ట రాజ్యంగా కుళాయిలు ఏర్పాటు

- లైన్ మాన్ దే హవా
- ఒక్కొక్క కుళాయి ఏర్పాటు కు 10నుండి 15వేలు
- పట్టించుకోని అధికారులు

దర్శి, మేజర్ న్యూస్: దర్శి లో ఎన్. ఎ. పి కుళాయి లను ఇష్టా రాజ్యం గా ఏర్పాటు చేస్తున్నారు. ఎన్. ఎ. పి., నగర పంచాయతీ ఎ. ఈ లు పట్టించుకున్న దాఖల లేవని విమర్శలు వేలు వెతుతున్నాయి. దర్శి లోని ఆర్డబ్ల్యూఎస్ లో పనిచేస్తున్న ఒక లైన్ మాన్ కొంతకాలంగా అక్రమంగా కుళాయిలు వేస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు అని బహటా ముగా నే ప్రజలు అంటున్నారు. అదే అదునుగా భావించి దర్శి నగర పంచాయతీ పరిధిలో ని అద్దంకి రోడ్, పొదిలి రోడ్డు, చౌట పాలెం రోడ్డు లో విచ్చల విడిగా ఎన్.ఎ.పి మంచి నీటికుళాయి లను ఏర్పాటు చేశారు. ప్రజల దగ్గర మున్సిపాలిటీలలో పన్నుల రూపంతో వసూలు చేసి లక్షలాది రూపాయలు పెట్టి సిమెంట్ రోడ్లు వేస్తే ఈ ఆర్డబ్ల్యూఎస్ లో పనిచేస్తున్న లైన్ మాన్ మున్సిపాలిటీలో ఉన్న సిసి రోడ్లు రాత్రికి రాత్రే బద్దలుగా పగలగొట్టి అక్రమంగా కొళాయిలు ఇస్తున్నాడు అద్దంకి రోడ్ లోని ఒక వెంచర్ లో కొళాయికి 10వేల నుండి 15000 రూపాయల వరకు తీసుకొని 11 కుళాయి లు ఒకే రోజు ఏర్పాటు చేసారని ప్రజలు చర్చింకుంటున్నారు. లక్షలాది రూపాయల వెచ్చించి వేసిన సి. సి రోడ్లు ముక్కలు ముక్కలు చేసినా కానీ సంబధిత శాఖ అధికారులు పట్టించు కున్న దాఖలాలు లేవు. లైన్మెన్ పై ఎలాంటి చర్యలు లేవు అలాగే



ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారి యొక్క లైన్మెన్ అక్రమంగా కొళాయిలు వేస్తున్న చర్యలు తీసుకోవడం లేదు ప్రజలు ఇతని ద్వారా మున్సిపాలిటీ అధికారులకి,ఆర్. డబ్ల్యూ బ్ల్యూఎస్ అధికారులకి ముడుపులు చెందుతున్నాయని బాహాటంగా చర్చించుకుంటున్నారు. అనాదికారా కుళాయి లను తీసేవేసి ప్రజల నందరికి తాగు నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు. దీని పై నగర పంచాయతీ ఎ. ఈ శ్రీనివాస్ ను వివరణ కోరగా అటువంటి వాటిని ప్రోత్సహించం అని అనాది కారికము ఎర్పాటు చేసిన కుళాయి లను గతంలో కూడా తొలగించమని, ప్రస్తుతం కూడా తొలగిస్తామని అన్నారు. ఆర్. డ బ్లయు. ఎస్. ఎ. ఈ చైతన్య ను వివరణ కోరగా నగర పంచాయతీ తో తమకు సంబంధం లేదని, రూరల్ గ్రామాల తోనే మాకు సంబంధం అని ఎ.ఈ తెలిపారు.

## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో ఫ్రెషర్స్ డే వేడుకలు





మార్కాపురం, మేజర్ న్యూస్ : స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో బుధవారం ఈసీఈ విభాగంలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు కూడా ఆటపాట్లే కాకుండా చదువులో కూడా ముందుండాలని అలానే ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినటువంటి ఈసీఈ విభాగపు రెండో సంవత్సరం విద్యార్థి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలానే మొదటి సంవత్సరం ఈసీఈ విభాగపు విద్యార్థిని విద్యార్థులకు కళాశాల గురించి మరియు తీసుకున్న బ్రాంచ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ఈసీఈ విభాగపు అధిపతి డాక్టర్ ఏ రంగనాయకులు గారు మాట్లాడుతూ ముందుగా మొదటి సంవత్సరం ఈసీఈ విభాగపు విద్యార్థినీ విద్యార్థులకు స్వాగతం పలికారు, అలానే సీనియర్స్ జూనియర్స్ ఎటువంటి భేదం లేకుండా అందరూ విద్యార్థిని విద్యార్థులు కలిసికట్టుగా చదువుకొని మంచి ఉత్తీర్ణత మీ తల్లిదం డ్రులకు, కళాశాల మేనేజ్మెంట్ వారికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి , కళా శాల ఏవో అండ్ ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపల్ బి ప్రభాకర్ , కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వీ అనిల్ కుమార్ ,డాక్టర్ జెవి అనిల్ కుమార్ , పి. రామ్మోహన్,కే రాముడు, కే కిషోర్ బాబు,ఏ. అమృతవల్లి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల ద్రోహి కనకరావు మాదిగ మందకృష్ణ మాదిగని విమర్శించడం సరికాదు

**- కనిగిరి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు జెపి రాజు మాదిగ**

వెలిగండ్ల, మేజర్ న్యూస్ : కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కనిగిరి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు జేపీ రాజ్ మాదిగ అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల అప్పుడు ప్యాకేజీ కోసం వర్గీకరణ అంశం తెరపైకి తెచ్చినాడని అనుచిత వ్యాఖ్యలు చేసిన మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు మాదిగ ఆయన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు జెపి రాజు మాదిగ తీవ్రంగా ఖండించారు మందకృష్ణ మాదిగ మాదిగ జాతికే మరో నవయుగ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పార్టీ 14 అసెంబ్లీ సీట్లను కేటాయించిందని అదే వైయస్సార్ పార్టీ కేవలం తన 9 స్థానాల కేటాయించిందని మీరు మందకృష్ణ మాదిగ నిమర్శించే అంతటోల్ల



పదవుల కోసం బానిసలై మాదిగ కార్పొరేషన్ చైర్మన్ పదవి తీసుకున్నంత మాత్రాన కార్పొరేషన్ లో 27 పథకాలు తీసివేశారు ఏం చేశారు మీరు అదేవిధంగా మాదిగ జాతికి నామమాత్రముగా కార్పొరేషన్ పదవి తీసుకొని ఏ ఒక్క పనిని మాదిగ జాతికి మీరు చేశారో చెప్పండి 1999 నుండి 2004 వరకు చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలుపరిస్తే దాదాపు 22 వేల ఉద్యోగాలు వచ్చినాయి ఈరోజు చర్మకారులు డబ్బు కళాకారులు 3000 వేల రూపాయలు పింఛన్లు పెట్టి ఇచ్చిన ఘనత పెట్టిన ఘనత చంద్రబాబు దక్కుతుందని అన్నారు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ఐదుగురు తోటి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి మూడు రోజులు వర్షాగా సుప్రీంకోర్టులో జడ్జిమెంట్ కొనసాగించినారంటే 30 ఏళ్లుగా శ్రమిస్తున్న గౌరవనీయులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి త్యాగ ఫలితమేయని మరొకసారి గౌరవనీయులు మందకృష్ణ మాదిగను విమర్శిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరిక జరిగినది ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోన వెంకటయ్య మండల ఐ టి టి పి గోనదేవ పల్లె పొగు యోహాను జుట్టుక కొండయ్య మన్నేపల్లి మనోహర్ నంబూరు బద్రి తాతపూడి ప్రవీణ్ కుమార్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నక్కల శ్రీనుకు నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

గుడ్లూరు,మేజర్‌న్యూస్: మాజీ సర్పంచి,రామాయపట్నం పోర్టు సలహా మండలి సభ్యులు నక్కల శ్రీను గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు బుధవారం రాత్రి చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.



ఈవిషయాన్ని తెలుసుకున్న శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి, రాజ్యసభ సభ్యుడు భీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో నక్కల శ్రీను స్వగృహానికి చేరుకున్నారు. శ్రీను ను కొల్పోయి కన్నీరు మున్నీరు అయిన కుటుంబాని ఓదార్చారు.శ్రీను పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం నూతన బస్‌ను ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయానికి సంబంధించిన నూతన బస్‌ను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ గురువారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం డైరెక్టర్ డా. భాస్కర్ పటేల్, డీన్స్ ఎం. రూపాస్ కుమార్, సురేష్ బాబు, కో ఆర్డినేటర్ డా. డి. రవిచంద్, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంగోలు నియోజకవర్గ ఐటీడీపీ అధికార ప్రతినిధిగా డా.లంకా ప్రసన్నకుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలు నియోజకవర్గ ఐటీడీపి అధికార ప్రతినిధిగా నగరానికిచెందిన 28 వ డివిజన్ నాయకులు డా. లంకా ప్రసన్న కుమార్ నియమితుల య్యారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు నియోజకవర్గ కమిటీకి గుర్తింపు కార్డులు జారీ చేసారు. ఈ సంద ర్భంగా దామచర్ల మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు పనిచేయాల న్నారు. అందరూ సమిష్టిగా నిచ్చేస్తే విజయం తధ్యమని తెలిపారు. ఎన్నికలయంతవరకు అందరు కష్టించి పనిచేయాలని, పార్టీ కార్యకర్తలు, నాయకులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కమిటీ అధ్యక్షులు మన్నెపల్లి హరికృష్ణ, కార్యదర్శి గోపు వీరాంజనే యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా 28 వ డివిజన్ అధ్యక్షులు కత్తుల శివశంకర రావు, బూత్ ఇంచార్జీలు మారుతి వినయ్, సుజాత, విష్ణు వర్ధన్ రావు, నాగలింగేశ్వరరావు తదితరులు ప్రసన్నకుమార్‌కు అభినందనలు తెలిపారు.







## అరాచక పాలనను తరిమికొడదాం

**ఐదేళ్ల వైసిపి పాలనలో ఒంగోలు అభివృద్ధి శూన్యం**

**మళ్లీ టిడిపి వస్తేనే ఒంగోలు నగరం ప్రగతి పథం సాధ్యం**

**16వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అరాచక పాలనను తరిమికొడదాం, చంద్రన్న ప్రభుత్వాన్ని స్థాపించు కుందామని టిడిపి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని అగ్రహారం లో జనం కోసం జనార్ధన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇంటింటా దామచర్ల పర్యటిం చారు. మహిళలు, యువతతో మాట్లాడి సమస్య లను తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలుచేసే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అరాచక పాలన పోవాలంటే ఎన్డీయే కూటమి గెలుపే మార్గం అన్నారు. ప్రతీ ఓటరు ఆలోచించాలి, చంద్రన్న ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒంగోలులో టిడిపి గెలుపుకు అండగా నిలవాలని కోరారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒంగోలు భ్రష్టు పట్టిపోయిందన్నారు. మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తేనే ఒంగోలు అభివృద్ధి పథకంలో నడుస్తుందని దామచర్ల వివరించారు. ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, క్లస్టర్ ఇంచార్జి బండారు మదన్, 16వ డివిజన్ ఉంగరాల రవణయ్య, గోలగమూడి వెంకటేశ్వర్లు, రావూరి శ్రీను, మాదాసు చంద్ర, కడియం ఏకాంబరం, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు ఆత్మీయ సమావేశాల్లో దామచర్ల సత్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రం మీద పూర్తి అవగాహన ఉన్న నాయకుడు మన చంద్రబాబు నాయుడని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామసర్ల సత్య అన్నారు. మన గ్రామానికి మన కార్యక్రమంలో భాగంగా గురువారం టంగుటూరు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో సత్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా స్వామి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు అబ్బూరి అభిషేక్ తో పాటు అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వైసీపీ అధికారం చేపట్టాక చేస్తున్న పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మన గ్రామానికి మన సత్య అన్న కార్యక్రమం కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరు మండలంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై చంద్రబాబు నాయుడు కు, కొండపి నియోజకవర్గం మీద మన ఎమ్మెల్యే స్వామికి పూర్తి అవగాహన ఉందన్నారు. 2024 లో తెలుగు దేశంపార్టీ అధికారం చేపట్టాక అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందన్నారు. ఇటీవల మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ 6 బాగా ప్రజలకు చేరువైందన్నారు. నారా లోకేష్ గారు చెప్పు యువతకు 2020 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అప్పటివరకు ఇవ్వగలనేది కింద యువతకు ప్రతి నెల 3,000 ఇవ్వటం జరుగుతుంద న్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుకు ప్రతి సంవత్సరం 20వేల రూపాయలు అందిస్తుందన్నారు. మహాశక్తి ద్వారా మహిళలకు సంవత్సరానికి దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000, ఇవ్వటం జరుగుతుందన్నారు. అలానే ఆడబిడ్డ నిధి కింద ఇంటిలో ఎంతమంది 18 నుండి 59 ఏళ్ల మధ్య ఆడపడుచులు ఉంటే వారికి ప్రతి నెల 1500 రూపాయల అందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు అబ్బూరి అభిషేక్ తో పాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# జగన్‌ది ఓటమి బాట .. కూటమిదే గెలుపు బాట

**బి.సిలకు అండ టిడిపినే:గోరంట్ల**

**బి.సి సాధికారిత టిడిపితోనే సాధ్యం మాజీ ఎమెల్యే నారపుశెట్టి**

**జయహో బిసి సదస్సుకు భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు**







దర్శి మేజర్‌న్యూస్: జగన్ ది ఓటమి బాట, కూటమి ది గెలుపు బాట అని, వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలు విసుగు చెంది సైకో జగన్ ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దర్శి పట్టణ క్లస్టర్ పరిధిలోని జయహో బిసి సమావేశం గురువారం జరిగింది. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ బి. సి ల పార్టీ టిడిపి అని బి. సి, ఎస్. సి, ఎస్. టి ముస్లిం మైన రాటి ల కోసం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీయర్ పలు పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. బి. సి లకు రాజ్యాధికారం కల్పించిన పార్టీ టిడిపి నే అన్నారు.మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసిలను అదిరించిన పార్టీ టీడీపీ, బిసిలు టిడిపికి వెన్నెముక లాంటి వారుని,ముఖ్యమంత్రి పదవి తర్వాత అత్యున్నత మైన పదవి టీటీడీ చైర్మన్ పదవి బిసిలకు కేటాయించిన పార్టీ టీడీపీ, గతంలో టిడిపి ప్రభుత్వంలో బిసి, ఎస్సీ లకు స్కాలర్ షిప్ అందించిన ప్రభుత్వం టీడీపీ, కానీ ఇప్పటి వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఇంట్లి ఒక్కరికి మాత్రమే ఇస్తుందని, బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురాబోతున్నాం, ఎంతోమంది బిసిలను హత్యలు చేసింది ఈ వైసీపీ ప్రభుత్వంఅన్నారు.సైకో ప్రభుత్వంలో అవినీతి ఎక్కువై పోయింది, 56 కార్పొరేషన్లు బిసిలకు కేటాయించి కనీసం నిధులు కూడా ఇవ్వలేదు, బిసిలకు గతంలో మన ప్రభుత్వంలో ఎన్నో పథకాలు ఇచ్చాము కానీ ఇప్పటి వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన అన్ని పథకాలు తిరిగి తీసుకువస్తాం, స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పదవులు, చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం, దొనకొండలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తే మన నియోజకవర్గ ప్రజలకు ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేవి, ముఖ్యంగా నగర పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించేలా చేసి అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, వైస్ చైర్మన్ తల్లూరి కోటయ్య, తెలుగు మహిళా అధికార ప్రతినిధి శోభారాణి, పార్లమెంట్ బిసి కార్యనిర్వాహక కార్యదర్శి బేల్ల శ్రీను, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి మాడపాకుల శ్రీను, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు చాతరాసి కొండయ్య, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబెర్ పసుపులేటి చిరంజీవి, సీనియర్ నాయకులు పుప్పాల పాపారావు, క్లస్టర్ ఇంచార్జి నారపుశెట్టి మధు, కౌన్సిలర్లు, బిసి నాయకులు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ పై పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ



బాపట్ల మేజర్ న్యూస్ 2024 సంవత్సరంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని, ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చిన మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకు పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు చర్యల గురించి ఎలక్షన్ ముగించే వరకు అభ్యర్థులు, నాయకులు ఏ విధంగా నడుచుకొని శాంతి భద్రతలకు సహకరించాలి అనే విషయం మీద జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.

**సభలు సమావేశాల ఏర్పాట్ల కొరకు నియమావళి**

పార్టీ లేదా అభ్యర్థి స్థానిక పోలీస్ అధికారులకు ముందుగానే సభ నిర్వహించే ప్రదేశం, సమయాన్ని తెలియజేయాలని, సభ ఏర్పాటు విషయంలో నిషేధాత్మక లేక నిర్బంధాత్మక ఆదేశాలు ఉన్నాయా లేదా అనేది సరిచూసుకోవాలని, సభల్లో లౌడ్ స్పీకర్లు వినియోగించేందుకు ముందుగానే సంబంధిత అధికారికి లిఖితపూర్వకంగా అభ్యర్థన సమర్పించి అనుమతి పొందాలని, సమావేశాలు భగ్నం చేయడం లేదా మరో విధంగా శాంతిని భంగం కలిగిన విధంగా ప్రయత్నించే వ్యక్తులపై తప్పక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ర్యాలీలు నిర్వహించడానికి నియమావళి**

ర్యాలీ నిర్వహించే పార్టీ/అభ్యర్థి కార్యక్రమం ప్రారంభించే సమయం, ప్రదేశం, వెళ్లే మార్గం, ముగింపు సమయం, ప్రదేశం తదితర విషయాలను ముందుగానే నిశ్చయించుకోవాలని, దానికి అతిక్రమించకుండా కార్యక్రమం గురించి స్థానిక పోలీస్ అధికారులకు నిర్వాహకులు ముందుగానే తెలియజేసి ఊరేగింపు సాగే ప్రదేశాల్లో ఏవైనా నిర్బంధాత్మక ఆదేశాలు అమలులో ఉన్నాయా అనేది సరిచూసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు నిర్బంధాలను జాగ్రత్తగా అనుసరించాలని, అభ్యర్థులు వేరువేరు రాజకీయ పార్టీలు ఒకే మార్గంలో ఊరేగింపు తలపెట్టినప్పుడు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తో సంప్రదింపులు జరపాలని, ఊరేగింపులో పాల్గొనే వ్యక్తులు ప్రమాదకర వస్తువులు వెంట తెచ్చుకోకుండా రాజకీయ పక్షాలు అభ్యర్థులు బాధ్యత వహించాలని, అలాంటి వస్తువులను అసాంఘిక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఇతర రాజకీయ పార్టీల సభ్యుల, నాయకుల దిష్టిబొమ్మలను మోసుకెళ్లటం, దహనం చేయటం వ్యతిరేక ప్రదర్శన రూపాలను నిర్వహించకూడదని తెలిపారు.

**సాధారణ ప్రవర్తన నియమావళి ఇలా**

ఇతర రాజకీయ పార్టీల నాయకులు ఓట్లను పొందడం కోసం ఇదివరకే ఉన్న విభేదాలను మరింత పెంచేలాగా పరస్పర విద్వేషాన్ని రగిల్చే విధంగా కులాలు, జాతులు మధ్య మతపరమైన, భాషా పరమైన స్థానిక పరమైన ఉద్రేకాలను కలిగించే ఏ విధమైన కార్యకలాపాలను ఏ పార్టీ అభ్యర్థులు నిర్వహించరాదని, ఓట్ల కోసం కుల మతపరమైన, భావాలపరంగా అభ్యర్థన చేయకూడదని, ఓటర్లకు లంచం ఇవ్వటం, బెదిరించటం, ప్రలోభాలకు గురి చేయడం, అసలు వ్యక్తులు బదులుగా ఇతరులను ఓటరుగా చేయటం చేయకూడదని, ఎన్నికల ప్రచారం కోసం మసీదులు, చర్చిలు, దేవాదాయాలు మరే ఇతర ఆరాధన ప్రదేశాలను, పాఠశాలలను వేదిక ఉపయోగించకూడదని తెలిపారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ర్యాలీలు నిర్వహించే పార్టీ అభ్యర్థి స్థానిక పోలీస్ అధికారుల వద్ద నుండి మీటింగ్ కి సంబంధించిన స్థలము, ఏర్పాటు, సమయం వంటి వాటి మీద అవసరమైన పర్మిషన్స్ తీసుకోవాలని, లౌడ్ స్పీకర్లు ఉపయోగ కొరకు కచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలని, ప్రచార సమయంలో ఉపయోగించే వాహనాలు నియమ నిబంధనలకు లోబడి ఉపయోగించవలెనని, ఎన్నికల నియమాలలో ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత ఎస్పీ, ఎస్ హెచ్ ఓ, డి ఈ ఓ, ఆర్ ఓ, ఎస్ ఓ కి తెలియజేయవలెనని, ప్రచారంలో ఉపయోగించే వాహనాలన్నిటికీ సంబంధిత అధికారి యొక్క ధ్రువీకరణ పత్రంతో ఉపయోగించవలెనని, రోడ్ షోస్ ప్రదర్శించే వారు కచ్చితంగా ఎన్నికల నియమావళి నిబంధనకు లోబడి మాత్రమే పాటించవలెనని, ఓటర్లను ఆర్థికపరంగా మద్యం మరి ఏ ఇతర మార్గాల ద్వారా గాని ప్రభావితం చేయడానికి చూడకూడదని, ప్రాంత వర్గ కుల విభేదాలను ఎన్నికల సమయంలో రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదని, ఏదైనా కులాల మధ్య గాని, మతాల మధ్య గాని, వర్గాల మధ్య గాని ఘర్షణ పూరిత వాతావరణం తలెత్తేపనులను పూర్తిగా నిరోధించాలని, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో, విద్యలయాల్లో ఎలక్షన్ల ప్రచారం గానీ ప్రసంగాలు గాని పంపిణీలు గాని ఎన్నికల నేపథ్యంలో చేయకూడదని, ఇతర వ్యక్తులు లేక పార్టీలకు సంబంధించిన పోస్టర్స్ ను చించటం గాని, తొలగించడం గాని వంటి పనులు చేయకూడదని, ప్రభుత్వ స్థలాల్లో గాని లేదా ఏదైనా ప్రత్యేక ప్రదేశాల్లో గాని నియమావళి ఉల్లగించే చేష్టలకు తావివ్వకూడదని,ప్రత్యేకంగా ప్రైవేట్ స్థలాల్లో ఆ స్థలానికి సంబంధించిన యజమానికి సంబంధం లేకుండా నియమావళి ఉల్లగించే చేష్టలు చేయకూడదని,ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల లోపు ఖచ్చితమైన పర్మిషన్ లేకుండా పబ్లిక్ ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదని, పోలింగ్ జరుగు ప్రదేశానికి 200 మీటర్ల దూరంలో ఉన్న ఆధ్యాత్మిక ప్రదేశాల్లో కానీ విద్య సంస్థలో గాని ఏ అధికారి కూడా తన స్తావరాన్ని ఏర్పాటు చేసుకోకూడదని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వ్యక్తుల పైన ఐ.పి.సి చట్ట ప్రకారం, రిప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్ యాక్ట్,1951 ప్రకారం మరియు ప్రవెన్షన్ ఆఫ్ డిఫెస్మెంట్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్ 1985 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ నిష్పక్షపాతంగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని దీనికి కావాల్సిన ప్రతి విధమైన రక్షణ ఏర్పాట్లను పోలీస్ శాఖ తరపున శక్తి వంచన లేకుండా అందజేస్తామని ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా తమ హక్కుని వినియోగించుకోవచ్చని తెలిపారు.

# పర్యవేక్షణ పకడ్బందీగా జరగాలి కలెక్టర్ దినేష్ కుమార్






ఒంగోలు, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ (మానిటరింగ్) పకడ్బందీగా జరగాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్‌తో కలసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి సీ విజిల్, ఎక్స్పెండీచర్, స్వీప్, సువిధ సెల్, మీడియా మానిటరింగ్ సెల్ తదితర విభాగాలను పరిశీలించారు. సాధారణ ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ (మానిటరింగ్) పకడ్బందీగా జరగాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ, సాధారణ ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ పూర్తి స్థాయిలో పనిచేయడం ప్రారంభమైనదన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ రూములో సీవిజిల్, కంప్లైంట్ రిసెప్షన్ యూనిట్, 1950 కాల్ సెంటర్, ఫీల్డ్ మానిటరింగ్ యూనిట్, ఎంసిసి, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, పర్మిషన్, ఎన్ఫోర్స్మెంట్ తదితర అంశాలకు సంబంధించి 14 మంది నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా కచ్చితంగా అమలు అయ్యేలా అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. సీ విజిల్ యాప్‌లో మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులను పంపవచ్చని తెలిపారు. పార్టీలకు చెందిన వారు మద్యం, నగదు, బహుమతులు వంటివి పంపిణీ చేసినా లైవ్ ఫోటోలు, వీడియో ల ద్వారా ఈ యాప్ ద్వారా ప్రజలు పిర్యాదులు చేయువచ్చునని తెలిపారు. ఈ యాప్‌లో పెట్టిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దీనితో పాటు 1950 కాల్ సెంటర్ నెంబర్‌కు కూడా ఫిర్యాదులను చేయవచ్చని అన్నారు. ఇప్పటి వరకు వివిధ అంశాలపై 56 పిర్యాదులు రావడం జరిగిందని, ఇందులో ఎక్కువ శాతం ఎంసిసి వైలేషన్‌పై రావడం జరిగిందన్నారు. ఈ పిర్యాదులను సరాసరి 100 నిమిషాల లోపు క్లియర్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గ స్థాయిలో కూడా కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రచారాలకు సంబంధించి అన్నీ అనుమతులు సింగిల్ డెస్కులో అనుమతులు పొందేలా సువిధ వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, రాజకీయ పార్టీ లు సువిధ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఉద్యోగస్తులు రాజకీయ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనుచున్నట్లు పిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయంలో ఉధ్యోగస్తులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాట్టించాలని, ఎవరైనా ఉద్యోగస్తులు రాజకీయ ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటే వారిపై చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట డ్వామా పిడి అర్జున్ రావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి భరద్వాజ్, కలెక్టరేట్ ఎఒ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య చరిత్రలో నన్నయ, ఎర్రన, తిక్కన త్రిమూర్తులు : పొన్నూరి



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు సాహిత్య చరిత్రలో నన్నయ, ఎర్రన, తిక్కన త్రిమూర్తులు లాంటి వారని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఎర్రన సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ప్రపంచ కవిత్వ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఎర్రన విగ్రహానికి జలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎర్రన అక్షర రమ్యత, ప్రసన్న కథాకథన శైలి, తిక్కన నాటకీయ శైలిని అనుసంధానం చేస్తూ ఎర్రన్న సాగించిన సూక్తి వైచిత్రి తెలుగు సాహిత్యానికి అజరామరమైన కీర్తిని తీసుకు వచ్చిందని ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఎర్రన్న సాహిత్య పరిషత్ అధ్యక్షులు, కాలభైరవ ఉపాసకులు మైనంపాటి సాయికుమార్ మాట్లాడుతూ ఎర్రన్న మన గుడ్లూరు ప్రాంతం వారు కావటం జిల్లా వాసులు చేసుకున్న అదృష్టమని అన్నారు. ఆయన రచించిన హరివంశం, నృసింహపురాణం రామాయణం, ఆంధ్రీకరించిన మహా భారతంలోని అరణ్య శేష పర్వం తెలుగు వారికి అంతర్జా తీయ ఖ్యాతిని తీసుకువచ్చాయని అన్నారు. ఎర్రన్నకు గుడ్లూరులోని నీలకంఠేశ్వర స్వామి ఆరాధ్య దైవమని తెలిపారు. ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్ మాట్లాడుతూ 14వ శతాబ్దపు కవి రచనలు 21వ శతాబ్దంలో కూడా సజీవంగా ఉన్నా యంటే రచయిత సామర్థ్యం, తెలుగు భాష వైభవం వ్యక్తం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అభ్యుదయ కవి ఎజ్రాశాస్త్రి, ప్రముఖ సాహితీ విమర్శకులు ఓరుగంటి ప్రసాద్, ప్రముఖ జ్యోతిష్య విద్వాన్ చివుకుల ప్రసాద్, శ్రీవారి సేవకులు పొత్తూరి బదరి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు మునయ్య అంతక్రియల్లో పాల్గొన్న ముత్తుముల

- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన టీడీపీ ఇన్ఛార్జ్ అశోక్ రెడ్డి
- రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందచేత
- బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెనాయుడు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, గడికోట పంచాయతీలోని పరమేశ్వర్ నగర్ లో ఈ నెల 18వ తేదీన స్థానిక వైసీపీ నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన టీడీపీ నాయకుడు పాముల మునయ్య హైదరాబాద్ వైద్యాశాలలో మృతి చెందాడు. గత రాత్రి భౌతికకాయం వారి నివాసానికి చేరుకోగా, గురువారం ఉదయం టీడీపీ ఇన్ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మునయ్య భౌతికకాయానికి టీడీపీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. కన్నీటి పర్యంతం అయిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజారాపు అచ్చెన్నాయుడు గారు ఫోన్ ద్వారా పరామర్శించి తెలుగుదేశం పార్టీ కుటుంబానికి అన్నీ విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ మునెయ్యను హత్య చేసిన వైసీపీ నాయకులను, వారి



వెనుక ఉండి నడిపించిన సూత్రదారులను కఠినంగా శిక్షించాలని, ప్రశాంతంగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గంలో హత్యా రాజకీ యాలకు తెరలేపిన వారిని నియోజకవర్గ ప్రజలు ఉపేక్షించరని, ఇలాంటి చర్యలకు పాల్పడింది ఎంతటి వారు అయిన పోలీసుశాఖా వారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులను శిక్షేంచే వరకు తెలు గుదే శం పోరాటం చేస్తుందన్నారు. మునయ్య సతీమణికి అశోక్ రెడ్డి రూ. 2లక్షలు ఆర్థిక సహాయం అందించి, అనంతరం మునయ్య అంతక్రియల్లో పాల్గొని పాడె మోసి కార్యక్రమం చివరి వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాది మంది పాల్గొన్నారు.

